పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

# పోరు తెలంగాణ
డిజిటల్ తెలుగు దినపత్రిక




కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 బుధవారం 14-10-2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వెల : 04

## వైఎస్ జగన్‌తో పార్టీ
# రీజనల్ కో-ఆర్డినేటర్ల భేటీ

### వైఎస్ జగన్‌ను కలిసిన కడప అమీన్ పీర్ దర్గా ప్రతినిధులు

- వైఎస్సార్‌సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్లతో వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశమయ్యారు.
- జిల్లాల వారీగా వైఎస్ జగన్.. ముఖాముఖి నిర్వహిస్తున్నారు.
- తాడేపల్లిలోని వైఎస్ జగన్ నివాసంలో కడప అమీన్ పీర్ దర్గా ప్రతినిధులు కలిసి ఉర్సు ఉత్సవాలకు ఆహ్వానం అందించారు.



వైఎస్సార్‌సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్లతో వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశమయ్యారు. జిల్లాల వారీగా వైఎస్ జగన్.. ముఖాముఖి నిర్వహిస్తున్నారు. మిగతా 2లో

## ఏజెన్సీ కానిస్టేబుల్ పోస్టుల్లో 75 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి



- ఫారెస్ట్ గ్రౌండ్‌లోనే ఇల్లందు దసరా వేడుకలు
- గత నోటిఫికేషన్లలో అమలు చేసి.. ఇప్పుడు ఎందుకు ఇవ్వరు?
- తెలంగాణలోని ఏజెన్సీ ప్రాంతాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీలో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.

తెలంగాణలోని ఏజెన్సీ ప్రాంతాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీలో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. మిగతా 2లో

## ఆత్మకూరు బైపాస్ రోడ్డుకు
# వాయుపుత్ర మార్గ్‌గా నామకరణం

### గ్రామీణాభివృద్ధికి రహదారుల బలోపేతం కీలకం

- ఆత్మకూరులో రూ. 8.91 కోట్లతో నాలుగు లేన్ల రహదారి అభివృద్ధి
- వీర్లగుడిపాడు వంతెన నిర్మాణానికి చర్యలు వేగవంతం
- రహదారికి వాయుపుత్ర మార్గ్ గా నామకరణం
- నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు బైపాస్ రోడ్డుకు వాయుపుత్ర మార్గ్‌గా నామకరణం చేశామని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.



నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు బైపాస్ రోడ్డుకు వాయుపుత్ర మార్గ్‌గా నామకరణం చేశామని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఆత్మకూరులో నూతన బైపాస్ రోడ్డును వర్చువల్‌గా పవన్ కల్యాణ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మిగతా 2లో

## బీసీల రక్షణ కోసం త్వరలో కొత్త చట్టం



- బీసీలకు రక్షణ కల్పించేందుకు త్వరలో బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్నట్లు భూగర్భ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.
- బీసీల రాజకీయ, ఆర్థిక, విద్య సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

బీసీలకు రక్షణ కల్పించేందుకు త్వరలో బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్నట్లు భూగర్భ గనులు, మిగతా 2లో

## చంద్రబాబుతో సమావేశం.. తమిళనాడుకు
# నీటి విడుదలపై విజయ్ కీలక విజ్ఞప్తి

- వికాస్ మర్మత్‌పై క్రిమినల్ కేసు.. నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను ఆదేశించిన ఏపీ సీఎం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో తమిళనాడు సీఎం విజయ్ భేటీ అయ్యారు.
- విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న తర్వాత ఆయన నేరుగా సీఎం చంద్రబాబును కలిశారు.
- తెలుగు గంగ నీటి విడుదల అంశంపై చర్చించారు.
- ఈ సంవత్సరం చెన్నైకి 4.08 టీఎంసీల నీరు ఏపీ అందించింది.
- ప్రస్తుత పరిస్థితుల్లో మరింత నీటిని విడుదల చేయాలని చంద్రబాబును కోరారు.
- విజయ్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన చంద్రబాబు.. నీటి లభ్యత ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.
- ఈ సమావేశంలో కేవలం తాగునీటి అంశమే కాకుండా, ఇరు రాష్ట్రాలకు ఎంతో ప్రయోజనకరంగా మారే 'గోదావరి-కావేరి నదుల అనుసంధానం' ప్రాజెక్ట్ గురించి కూడా చర్చకు రావడం ఈ భేటీకి అత్యంత ప్రాధాన్యతను సంతరించిపెట్టింది

### కనకదుర్గమ్మను దర్శించుకున్న తమిళనాడు సీఎం విజయ్



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో తమిళనాడు సీఎం విజయ్ భేటీ అయ్యారు. విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న తర్వాత ఆయన నేరుగా సీఎం చంద్రబాబును కలిశారు. తెలుగు గంగ నీటి విడుదల అంశంపై చర్చించారు. ఈ సంవత్సరం చెన్నైకి మిగతా 2లో

## చంద్రబాబు అండతోనే అధికారుల బరితెగింపు




- తాజాగా 'కుడా' పీడీ వ్యవహారమే ఒక ఉదాహరణ
- తాగి తందనాలాడుతూ పోలీసులపైనే దాడులా!
- బెంగళూరులో ఐఏఎస్ వికాస్ మర్మత్ అనైతిక ప్రవర్తన
- ఆయన్ను కాపాడేందుకు చంద్రబాబు ప్రయత్నం

తాడేపల్లి: చంద్రబాబునాయుడి అండదండలు ఉన్నాయన్న ధీమాతోనే రాష్ట్రంలో టీడీపీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో పాటు కేంద్ర సర్వీసుల అధికారులు సైతం అవినీతి, అరాచకాలకు పాల్పడుతూ పక్క రాష్ట్రాల్లో కూడా బరి తెగిస్తున్నారని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఫైర్ అయ్యారు. సాక్షాత్తు సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం మిగతా 2లో

## 'ఓట్ చోరీ'పై పోరు: ఇండియా కూటమి నేతలకు రాహుల్ గాంధీ టీ విందు

- 'డెమోక్రసీ మార్చ్', సుప్రీం పిటిషన్ తర్వాత కీలక సమావేశం
- 'ఓట్ల దొంగతనం'పై ఉమ్మడి పోరాటానికి వ్యూహరచన
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా ప్రధాన డిమాండ్
- ఎన్నికల జాబితాలో అవకతవకలపై నిరసన ఉధృతం



కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 'ఇండియా' కూటమి పోరాటాన్ని మరోస్థాయికి తీసుకెళ్తున్నారు. సోమవారం 'డెమోక్రసీ మార్చ్' పేరిట భారీ ప్రదర్శన, సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విపక్షాలు, మిగతా 2లో

# సమష్టి ప్రగతి కోసమే భారత్ కృషి

- దేశంలో తొలిసారిగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక 'బ్లూమ్ బెర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్' సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు.
- ప్రపంచ శ్రేయస్సు, సమష్టి ప్రగతి కోసమే భారత్ కృషి చేస్తోందని చెప్పారు



దేశంలో తొలిసారిగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక 'బ్లూమ్ బెర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్' సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ శ్రేయస్సు, సమష్టి ప్రగతి కోసమే భారత్ కృషి చేస్తోందని చెప్పారు. ఈ వేదికను ఏర్పాటు చేయడంపై నిర్వాహకులను అభినందిస్తూ.. మిగతా 2లో

## ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతా?




- మార్కెట్లను దెబ్బతీశారు.. ప్రజల జీవనం అస్తవ్యస్తం చేశారు
- ప్రజాస్వామ్య హక్కులపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందన్న కిషన్ రెడ్డి
- ఢిల్లీలో కాంగ్రెస్ నిరసనలను అడ్డుకోవడం లేదన్న కేంద్ర మంత్రి
- తెలంగాణలో బీజేపీ నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని ఆరోపణ

ప్రజాస్వామ్య హక్కుల విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్ నేతలు స్వేచ్ఛగా నిరసనలు చేస్తుంటే అనుమతిస్తున్నామని, కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం బీజేపీ నేతల నిరసనలను ఉక్కుపాదంతో అణచివేస్తున్నారని ఆయన ఆరోపించారు. మిగతా 2లో

- సింగరేణి కార్మికులకు భట్టి విక్రమార్క గుడ్‌న్యూస్
- 'నెహ్రూ కాలనీల' పేరుతో క్వార్టర్ల నిర్మాణం
- సింగరేణిలో పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.
- సింగరేణి కార్మికుల సమస్యలు సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్నాయని కొన్ని అంశాలపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు.
- పెండింగ్‌లో ఉన్న 300 కారుణ్య నియామకాలు 15 రోజుల్లో పూర్తి చేస్తామని అలాగే అలియాస్ పేర్ల అంశానికి సంబంధించి 15 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపబోతున్నామని తెలిపారు.
- కార్మికుల సొంతింటి కలను సాకారం చేసేందుకు 'నెహ్రూ కాలనీల' పేరుతో క్వార్టర్ల నిర్మాణం, ఏరియా ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయికి మించి ఆధునీకరించి అత్యుత్తమ వైద్య సదుపాయాల కల్పనకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని భట్టి తెలిపారు.

## త్వరలో సింగరేణి కార్మికులకు
# సొంతిల్లు

### 15 రోజుల్లో కారుణ్య నియామకాలు'.



సింగరేణిలో పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్నాయని కొన్ని అంశాలపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న 300 కారుణ్య నియామకాలు 15 రోజుల్లో పూర్తి చేస్తామని అలాగే అలియాస్ పేర్ల అంశానికి సంబంధించి 15 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపబోతున్నామని తెలిపారు. ఇవాళ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ప్రజాభవన్ లో మీడియాతో ఆయన మాట్లాడారు. ఇక నుంచి సింగరేణి కార్మికులకు మెడికల్ ఇన్ వాలిడేషన్ ఆయా ఏరియా ఆసుపత్రిలోనే మిగతా 2లో

## మరోసారి చెపుతున్నా.. అధికారం జెన్-జీది,
# నాది బాల్ థాకరే పాత్ర



- కొత్త పార్టీ ఏర్పాటుపై స్పష్టత ఇచ్చిన విజయసాయిరెడ్డి
- దసరా నాటికి పేరు, జెండా, ఎజెండా సిద్ధమవుతాయని ప్రకటన
- రెండు కుటుంబ పార్టీలపై తిరుగుబాటే తన లక్ష్యమన్న విజయసాయి
- గత ఎన్నికల తర్వాత వైసీపీకి దూరమైన విజయసాయి

రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి తన రాజకీయ భవిష్యత్‌పై మరో ప్రకటన చేశారు. ఆయన త్వరలోనే పార్టీ పెట్టబోతుండడం తెలిసిందే. అందుకు తగిన సన్నాహాలు జోరుగా సాగుతున్నాయని వెల్లడించారు. రాజకీయాల్లో తనది బాల్ థాకరే (శివసేన వ్యవస్థాపకుడు) వంటి పాత్రేనని, అధికారం యువతరానిదే (జెన్-జీ) అని తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. "పార్టీ పేరు, జెండా, ఎజెండా ఈ పవిత్ర దసరా మిగతా 2లో

## 'ఓట్ చోరీ'పై పోరు: ఇండియా కూటమి నేతలకు రాహుల్ గాంధీ టీ విందు

మంగళవారం కీలక సమావేశం నిర్వహిస్తున్నాయి. రాహుల్ గాంధీ తన నివాసంలో ఇండియా కూటమి ఎంపీలు, పౌర సమాజ సభ్యులు, విద్యార్థి సంఘాల నేతలకు టీ విందు ఏర్పాటు చేశారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు న్యూఢిల్లీలోని 5, సునేహ్రీ బాగ్ రోడ్‌లోని తన నివాసానికి రావాల్సిందిగా రాహుల్ గాంధీ స్వయంగా నేతలను ఆహ్వానించారు. ఇండియా కూటమి నేతల సంయుక్త ప్రెస్ కాన్ఫరెన్స్ ముగిసిన తర్వాత ఈ టీ విందు సమావేశం జరగనుంది. 'ఓట్ల దొంగతనం' (ఓట్ చోరీ) ఆరోపణలపై ఉమ్మడి నిరసన వ్యూహాన్ని ఖరారు చేయడం, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేయడం వంటి అంశాలపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించనున్నట్లు సమాచారం. అంతకుముందు సోమవారం, ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో ఇండియా కూటమి ఆధ్వర్యంలో 'మార్చ్ ఫర్ డెమోక్రసీ' జరిగింది. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవ్, డి.రాజా, సుప్రియా సూలే వంటి అగ్రనేతలు హాజరైన ఈ ర్యాలీని పోలీసులు భగవాన్ దాస్ రోడ్ వద్ద బారికేడ్లతో అడ్డుకున్నారు. అనంతరం నేతలు సుప్రీంకోర్టుకు వెళ్లి, ఎన్నికల కమిషన్, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు ఇద్దరు కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషీలపై పిటిషన్ దాఖలు చేశారు. అయితే, ఈ అంశం సబ్ జుడీస్ (కోర్టు విచారణలో వుండడం) కావడంతో నేతలతో సమావేశమయ్యేందుకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నిరాకరించారు. ఈ నేపథ్యంలో, ఎస్ఐఆర్‌లో జరిగిన అవకతవకలపై తమ పోరాటాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని, దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని విపక్ష కూటమి భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ టీ సమావేశం భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేయనుంది.

## సమష్టి ప్రగతి కోసమే భారత్ కృషి

సదస్సు నిర్వహణకు సరైన సమయం, సరైన స్థలాన్ని ఎంచుకున్నారని అని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థగా ఉన్న భారతదేశాన్ని ఈ సందర్భంగా ఆయన 'మదర్ ఆఫ్ డెమోక్రసీ' అని అభివర్ణించారు. సాంకేతిక పరిజ్ఞానం, డేటా, నూతన ఆవిష్కరణలు కేవలం కొద్దిమంది వర్గాలకే పరిమితం కాకూడదని ప్రధాని స్పష్టం చేశారు. డిజిటల్ విప్లవం లక్షలాది మంది సామాన్యులకు కొత్త అవకాశాలను కల్పించాలని ఆకాంక్షించారు. 'సాంకేతికత కేవలం సౌకర్యం కాదు.. ఇక్కడి నుంచే ఎనర్జీ సాధికారత అనే నూతన ఆలోచన పుట్టింది. విద్యుత్తును అందరికీ అందుబాటులోకి తేవడమే కాకుండా దాన్ని ప్రజలు ఎలా సమర్థవంతంగా ఉపయోగించుకుంటున్నారనేది ఇక్కడ అత్యంత ముఖ్యం' అని వివరించారు. దేశంలో లభిస్తున్న చవకైన మొబైల్ డేటా కారణంగా చిన్న నగరాలు, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కూడా డిజిటల్ లెర్నింగ్ సులభంగా అందుబాటులోకి వచ్చిందని మోదీ తెలిపారు. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా సామాన్యుడికి విద్య, వైద్యం, సంక్షేమ ఫలాలు చేరుతున్నాయని స్పష్టం చేశారు. ప్రభుత్వాల పాత్రపై మోదీ స్పందిస్తూ..'ప్రభుత్వానికి అధికారం ఉన్నప్పటికీ పౌరులను వ్యవస్థపై ఆధారపడేలా చేయడం దాని ఉద్దేశం కాకూడదు. ప్రజలను స్వయం సమర్థులుగా, శక్తివంతంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యం' అని పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంలో సాధించిన ఆర్థిక ప్రోత్సాహకాల వల్ల ఏకంగా 25 కోట్ల (250 మిలియన్ల) మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని గణాంకాలతో వివరించారు. భారత్ చేపడుతున్న ఆర్థిక, పాలనా సంస్కరణలు వేగంగా ముందుకుసాగుతున్నాయని.. 'భారత సంస్కరణల ఎక్స్‌ప్రెస్ శరవేగంగా దూసుకెళ్తోంది. ఈ సంస్కరణలు ఏదో ఒత్తిడి వల్లనో, బలవంతం వల్లనో చేపట్టినవి కావు.. ఇవి అపార నమ్మకంతో సాగుతున్నాయి' అని తెలిపారు. 'మేము ఎవరి పురోగతినో అడ్డుకొని లేదా ఇతరుల ఖర్చుపై ఎదగడం లేదు; ప్రపంచ శ్రేయస్సు, సమష్టి ప్రగతి కోసమే భారత్ కృషి చేస్తోంది' అని స్పష్టం చేశారు.

## ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతా?

తెలంగాణలో రైతుల సమస్యలు, పోలీసు నియామకాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వంటి ప్రజా సమస్యలపై నిరసన తెలిపేందుకు ప్రయత్నిస్తే, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో సహా పలువురు నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పర్యటిస్తూ ప్రధాని మోదీని, ఎన్నికల సంఘాన్ని, న్యాయవ్యవస్థను, సైన్యాన్ని విమర్శిస్తున్నా ఆయన హక్కులను కేంద్ర ప్రభుత్వం ఎన్నడూ అడ్డుకోలేదని స్పష్టం చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్ నేతలకు ఉన్న ప్రజాస్వామ్య హక్కులు... తెలంగాణలోని బీజేపీ నేతలకు ఎందుకు ఉండవు? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. చేతిలో రాజ్యాంగం పట్టుకుంటే సరిపోదని, అధికారంలో ఉన్నప్పుడు దానిని ఆచరించాలని హితవు పలికారు. 1975లో ఎమర్జెన్సీ విధించి ప్రతిపక్ష నేతలను జైళ్లలో పెట్టిన చరిత్ర కాంగ్రెస్‌దని ఆయన గుర్తుచేశారు. దేశంలో అరాచకం సృష్టించేందుకు, రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీతో పాటు కమ్యూనిస్టులు, ఇతర ప్రతిపక్ష పార్టీలు దుర్వినియోగం చేస్తున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత వారం రోజులుగా ఢిల్లీలో నిరసనల పేరిట వీరంతా కలిసి చేస్తున్న డ్రామాలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యం పేరుతో పరమ అసహ్యంగా వ్యవహరిస్తూ, దేశ ప్రతిష్టను మంటగలిపే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, అజిత్ దోబల్, ఆర్ఎస్ఎస్ చీఫ్‌లను టార్గెట్ చేస్తూ ప్రతిపక్షాలు బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నాయని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ సర్కార్‌ను కూలదోయడమే తమ లక్ష్యమని చెప్పడంలో తప్పు లేదేని, కానీ దానికోసం నైతిక విలువలను వదిలిపెట్టి రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేసేలా వ్యవహరించడం దారుణమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్, కమ్యూనిస్టుల నేతృత్వంలోని ఈ ప్రతిపక్షాలు తమకు అనుకూలంగా తీర్పులు రాలేదనే ఉద్దేశంతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కూడా గద్దెదిగాలని అనడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టుల పాత్రను ఎత్తిచూపుతూ.. దేశంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు చేస్తున్న ఇలాంటి ధర్నాల వల్ల ఢిల్లీ మార్కెట్ పూర్తిగా దెబ్బతిన్నదని కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దసరా, దీపావళి, నవరాత్రుల సీజన్ సమయంలో చిన్న చిన్న దుకాణదారులు పండుగ వస్తువులు కొనుగోలు చేయలేని దుస్థితి నెలకొందని వాపోయారు. ఉద్దేశపూర్వకంగా, కుట్రపూరితంగా ఢిల్లీ ప్రజల రోజువారీ జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నారని, విదేశీ శక్తులతో కలిసి దేశ ఆర్థిక వ్యవస్థను, శాంతిభద్రతలను భగ్నం చేసే ప్రయత్నం చేస్తున్నారనీ ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు.

### మరోసారి చెపుతున్నా.. అధికారం జెన్-జీది, నాది బాల్ థాకరే పాత్ర

పర్వదినాల్లో సిద్ధం అవుతున్నాయి" అని వెల్లడించారు. తాను పార్టీ పెట్టవద్దని కోరుకునే వారు చేస్తున్న చౌకబారు ప్రచారాలకు విలువివ్వాల్సిన అవసరం లేదని కొట్టిపారేశారు. రాష్ట్రంలోని రెండు కుటుంబ పార్టీలపై తిరుగుబాటుగానే తన పార్టీ ఆవిర్భవిస్తుందని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో మెరికల్లాంటి కొత్త నాయకత్వాన్ని తయారు చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. "మరోసారి చెపుతున్నా... అధికారం జెన్-జీది, నాది బాల్ థాకరే పాత్ర" అని తన పోస్టులో వివరించారు. గత సార్వత్రిక ఎన్నికల అనంతరం చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో విజయసాయిరెడ్డి వైసీపీకి దూరమైన విషయం తెలిసిందే. ఆ తర్వాత పార్టీకి రాజీనామా చేసి, కొంతకాలం వ్యవసాయంపై దృష్టి సారించారు. ఆయన వేరే పార్టీలో చేరతారంటూ ప్రచారం జరిగినా, వాటన్నింటినీ తోసిపుచ్చుతూ సొంతంగా పార్టీ పెట్టడానికే మొగ్గు చూపారు. తాజా పోస్టుతో విజయసాయిరెడ్డి ఏపీ రాజకీయాల్లో తన తదుపరి అడుగులను ఖరారు చేసినట్టయింది

## బీసీల రక్షణ కోసం త్వరలో కొత్త చట్టం

ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. బీసీల రాజకీయ, ఆర్థిక, విద్య సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మంగళవారం రాజధాని అమరావతిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఆనాడు అన్న ఎన్టీఆర్ బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే.. వాటిని నేడు సీఎం చంద్రబాబు నాయుడు 34 శాతానికి పెంచారని వివరించారు. కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 40 శాతానికిపైగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తుందని వివరించారు. వైసీపీ పాలనలో బీసీ రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి కుదించారని మండిపడ్డారు. దీంతో 16,800 మంది బీసీలు రాజ్యాంగబద్ధమైన పదవులకు దూరం అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి సర్వే నిర్వహించిందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోతే రూ.12,500 కోట్ల ఆర్థిక సంఘం నిధులు కోల్పోయే ప్రమాదం ఉందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కల్లు గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10 శాతం కేటాయింపులు చేసినట్లు గుర్తు చేశారు. చేనేత కార్మికులకు నేతన్నల సేవలో.. పథకం ద్వారా ఏటా రూ.25 వేల సాయంతోపాటు వారి మగ్గాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. మత్స్యకారుల హక్కుల పరిరక్షణకు జీవో నంబర్ 217 రద్దు చేశామని తెలిపారు. వారి సంక్షేమం కోసం మత్స్యకారుల సేవలో పథకాన్ని అందిస్తున్నామని వివరించారు. గత వైసీపీ పాలనలో బీసీ నాయకత్వాన్ని అణచివేసే ప్రయత్నాలు జరిగాయని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు.

## చంద్రబాబు అండతోనే అధికారుల బరితెగింపు

వహిస్తున్న 'కుప్పం ప్రాంత అభివృద్ధి సంస్థ' (కుడా) ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ)గా పని చేస్తున్న ఐఏఎస్ అధికారి వికాస్ మర్మత్ బెంగళూరులోని పబ్‌లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ, విచారణకు వచ్చిన పోలీసులు, కస్టమర్లపై దాడికి దిగడమే ఈ ప్రభుత్వ అరాచక పాలనకు ప్రత్యక్ష నిదర్శనమని ఆయన మండిపడ్డారు. తన దోపిడీ కోసం అధికారులను, కార్యకర్తలను విచ్చలవిడిగా వదిలేసిన చంద్రబాబు.. చివరకు అలాంటి సంఘవిద్రోహ ప్రవర్తన కలిగిన అధికారులను కాపాడేందుకు స్వయంగా రంగంలోకి దిగడం దుర్మార్గమని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన భూమన కరుణాకర్‌రెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలనే కాకుండా ఐఏఎస్ లాంటి ఉన్నత స్థాయి అధికారులను కూడా రౌడీల్లా తయారు చేసిన ఘనత ముమ్మాటికీ చంద్రబాబునాయుడిదే. ఆదర్శప్రాయంగా నిలవాల్సిన కేంద్ర సర్వీసు అధికారులు ఇంత బజారు స్థాయికి దిగజారి గూండాల కంటే హీనంగా ప్రవర్తించడం చంద్రబాబు పాలనలోనే చూస్తున్నాం. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో పనిచేసే ఒక అధికారి పక్క రాష్ట్రానికి వెళ్లి పబ్‌లో దాడికి దిగడం ఈ ప్రభుత్వ విచ్చలవిడితనానికి అద్దం పడుతోంది. బెంగళూరులోని కావొర్ బార్ అండ్ రెస్టారెంట్ పబ్‌లో మద్యం సేవించి తందనాలాడుతూ, విచారణకు వచ్చిన పోలీసులపై ఐఏఎస్ అధికారి వికాస్ మర్మత్ అత్యంత దురుసుగా ప్రవర్తించడమే కాకుండా చేయి చేసుకోవడం, అసభ్య పదజాలంతో దూషించడం సిగ్గుచేటు. పబ్‌లోని కస్టమర్లపై కూడా దాడికి పాల్పడ్డారు. మన వెనుక చక్రం తిప్పుతున్న చంద్రబాబు ఉన్నాడు.

# త్వరలో సింగరేణి కార్మికులకు సొంతిళ్లు

జరుగుతుందన్నారు. కార్మికుల సొంతింటి కలను సాకారం చేసేందుకు 'నెహ్రూ కాలనీల' పేరుతో క్వార్టర్ల నిర్మాణం, ఏరియా ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయికి మించి ఆధునీకరించి అత్యుత్తమ వైద్య సదుపాయాల కల్పనకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని భట్టి తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమమే మా ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులకు లాభాల్లో దసరా బోనస్ 34 శాతం ప్రకటించిన డిప్యూటీ సీఎం.. సింగరేణికి రూ.1,754 కోట్ల మేర లాభాలు వచ్చాయని, ఒక్కో ఉద్యోగికి రూ. 1,53,912 వస్తుందన్నారు. సింగరేణి శాశ్వత కార్మికులుగా 38 వేల మంది ఉన్నారని మరో 30 వేల మంది కాంట్రాక్ట్ వర్కర్లు ఉన్నారని చెప్పారు. కాంట్రాక్ట్ ఎంప్లాయిస్?కురూ. 5,500 బోనస్ ఇస్తామన్నారు. సింగరేణి కార్మికులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుడ్ న్యూస్ చెప్పారు. సింగరేణిలో కారుణ్య నియామకాలు, కార్మికులకు ఇళ్ల స్థలాలకు సంబంధించి కీలక ప్రకటనలు చేశారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణిలో 38,738 మంది పర్మనెంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు 29,715 మంది పని చేస్తున్నారని తెలిపారు. వారి సంక్షేమం కోసం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. సింగరేణిలో కారుణ్య నియామకాలను 15 రోజుల్లో పూర్తి చేస్తామని ప్రకటించారు. మారుపేర్ల అంశానికి సంబంధించి 15 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. మెడికల్ ఇన్వాలిడేషన్ కోసం కార్మికులు కొత్తగూడెం వెళ్లాల్సి వస్తోందని.. ఇకపై సింగరేణిలో ఏరియా ఆస్పత్రుల్లోనే మెడికల్ ఇన్వాలిడేషన్ పరీక్షలు చేసే సౌకర్యాన్ని కల్పించనున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో విధులకు హాజరుకాకుండా డిస్మిస్ అయిన వారిని విధుల్లోకి తీసుకోవాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం వెల్లడించారు. వన్ టైమ్ ఆప్షన్ కింద వారికి అవకాశం ఇస్తున్నట్లు చెప్పారు. సింగరేణికి చెందిన 1250 ఎకరాల్లో జీవో 76 ప్రకారం అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇస్తామన్నారు. ఇప్పటికే ఆక్రమణలో ఉన్న వారిలో అర్హులకు పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. హౌసింగ్ కాలనీ నిర్మించి కార్మికులకు అందిస్తామని.. కార్మికుల సొంత ఇంటి కలను నిజం చేస్తామని చెప్పారు. నెహ్రూ హౌసింగ్ కాలనీ పేరిట ఇళ్ల నిర్మాణం చేపడతామన్నారు. ఏరియా హాస్పిటల్స్‌ను కార్పొరేట్ హాస్పిటల్స్‌కు దీటుగా అభివృద్ధి చేస్తామని భట్టి స్పష్టం చేశారు. సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్లు పనిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. సింగరేణి ప్రాంతాల్లో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల ప్రయోజనాల కోసం మానవీయ కోణంలో తాము నిర్ణయం తీసుకున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. సింగరేణి కార్మికులను బీఆర్ఎస్ దోపిడీ చేసిందని ధ్వజమెత్తారు. సింగరేణి ఎన్నికలు వస్తేనే బీఆర్ఎస్‌కు కార్మికులు గుర్తుకువస్తారా అని ప్రశ్నించారు. మారు పేర్ల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు నిర్ణయం తీసుకోలేదని నిలదీశారు. కాంట్రాక్టు కార్మికుల ప్రయోజనాల గురించి బీఆర్ఎస్ ఏనాడు ఆలోచించలేదని విమర్శించారు. 3389 పోస్టులు సింగరేణిలో భర్తీ చేశామని.. 4237 కారుణ్య నియామకాలు చేపట్టామని తెలిపారు. కోటి రూపాయల బీమా కల్పించి కార్మికులకు అండగా నిలబడ్డామని ఉద్ఘాటించారు. మరోసారి కార్మికులను మోసం చేసేందుకు బీఆర్ఎస్ కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు కార్మికుల సమస్యలను గులాబీ పార్టీ ఎందుకు పరిష్కరించలేదని మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు. ఇప్పుడు ఉన్న జనాభా ఎంత అని ప్రశ్నించారు. జనాభా పెరుగుతుంటే ఓట్లు ఎలా తగ్గుతున్నాయి..? అని నిలదీశారు. ఈ విషయంలో ఎవరు సమాధానం చెబుతారని అడిగారు. రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎవరు కూడా మోదీకి ఈ విషయం గురించి ఎందుకు చెప్పట్లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. బీజేపీ రెండు వర్గాలను తయారు చేస్తోందని.. అనుకూలం ఉన్న వారికి ఓట్లు, ఇతరులను ఓట్లులేని వారిగా తయారు చేస్తోందని ధ్వజమెత్తారు. దేశంలోని పౌరులను మోదీ సర్కార్ రెండు రకాలుగా విడగొడుతోందని మండిపడ్డారు. ఓటు హక్కు కోల్పోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో శాశ్వత విభజనను బీజేపీ తీసుకొస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి దుయ్యబట్టారు. సీఈసీపై మరో స్వతంత్ర పోరాటం జరుగుతోందని వెల్లడించారు. జ్ఞానేశ్ గో బ్యాక్ పేరుతో తమ ఆందోళన కొనసాగుతోందని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సర్ వ్యతిరేక పోరాటం, మరో స్వతంత్ర పోరాటమేనని.. సైమన్ గో బ్యాక్ పోరాటం లాగే తాము పోరాటం చేస్తామని అన్నారు. ఇన్నాళ్లు సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలను ఉపయోగించి ప్రత్యర్థులను అణిచివేశారని మండిపడ్డారు.

## చంద్రబాబుతో సమావేశం.. తమిళనాడుకు నీటి విడుదలపై విజయ్ కీలక విజ్ఞప్తి

4.08 టీఎంసీల నీరు ఏపీ అందించింది. ప్రస్తుత పరిస్థితుల్లో మరింత నీటిని విడుదల చేయాలని చంద్రబాబును కోరారు. విజయ్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన చంద్రబాబు.. నీటి లభ్యత ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో కేవలం తాగునీటి అంశమే కాకుండా, ఇరు రాష్ట్రాలకు ఎంతో ప్రయోజనకరంగా మారే 'గోదావరి-కావేరి నదుల అనుసంధానం' ప్రాజెక్ట్ గురించి కూడా చర్చకు రావడం ఈ భేటీకి అత్యంత ప్రాధాన్యతను సంతరించిపెట్టింది. నదుల అనుసంధానం ద్వారా భవిష్యత్తులో ఏర్పడే నీటి ఎద్దడిని నివారించవచ్చని, ఇరు రాష్ట్రాల రైతులకు ఇది ఎంతో మేలు చేస్తుందని నేతలు అభిప్రాయపడ్డారు. బెంగుళూరు పోలీసులతో ఏపీ కేడర్ ఐఏఎస్ వికాస్ మర్మత్ ఘర్షణ వ్యవహారంపై విచారణ జరిపి నివేదిక అందజేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్‌ను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంగళవారం వికాస్ మర్మత్ ఘర్షణ వ్యవహారం సీఎం చంద్రబాబు దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై విచారణ జరిపి నివేదిక అందజేయాలని సీఎస్‌కు సీఎం స్పష్టం చేశారు. 2019 ఐఏఎస్ బ్యాచ్ ఏపీ కేడర్ అధికారి వికాస్ మర్మత్. ప్రస్తుతం సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కాడా) ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా ఆయన విధులు నిర్వహిస్తున్నారు.

ఇంద్రకీలాద్రిపై వెలసిన విజయవాడ కనకదుర్గమ్మను తమిళనాడు సీఎం జోసెఫ్ విజయ్ దర్శించుకున్నారు. ఈరోజు(మంగళవారం) దుర్గమ్మ సన్నిధికి చేరుకున్న విజయ్‌కు దుర్గగుడి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆపై శరన్నవరాత్రి ఉత్సవాల్లో మూడో రోజు అన్నపూర్ణా దేవి అలంకరణలో ఉన్న దుర్గమ్మను తమిళనాడు సీఎం దర్శించుకున్నారు. అనంతరం విజయ్‌కు వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. ఆపై దుర్గమ్మ ప్రసాదంతోపాటు అమ్మవారి చిత్రపటాన్ని సీఎం విజయ్‌కు ఆలయ అధికారులు అందజేశారు. కాసేపటి క్రితమే చెన్నై నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న విజయ్‌కు ఏపీ ప్రభుత్వం తరపున మంత్రి నారాయణ స్వాగతం పలికారు. సీఎం విజయ్‌ను చూసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు రావడంతో ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో సందడి నెలకొంది. అనంతరం ఎయిర్‌పోర్ట్ నుంచి దుర్గమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. సీఎం విజయ్ వెంటనే మంత్రి నారాయణ, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు ఇంద్రకీలాద్రిలో అమ్మవారిని దర్శించుకున్నారు. అంతకుముందు విజయ్‌కు ఆలయ మర్యాదలతో దేవాదాయ శాఖ అధికారులు, దుర్గగుడి అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. దుర్గమ్మ సన్నిధిలో విజయ్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రిగా విజయ్ బాధ్యతలు స్వీకరించాక ఆయన ఆంధ్రప్రదేశ్‌కు రావడం ఇదే మొదటిసారి. కాగా, విజయ్ చెన్నై నుంచి విమానంలో గన్నవరం ఎయిర్‌పోర్టుకి చేరుకున్నారు. అక్కడి నుంచి విజయ్ నేరుగా ఇంద్రకీలాద్రి చేరుకున్నారు. విజయ్ పున్నమి ఘాట్‌లో జరుగుతున్న విజయవాడ ఉత్సవ్ 2.0లోనూ పాల్గొననున్నారు. మంగళవారం రాత్రి 9 గంటలకు ఆయన చెన్నై వెళ్తారు.

డెవలప్‌మెంట్ అథారిటీ, టీటీడీ పరిధిలో రూ.3,222 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. తిరుమలకు వచ్చే భక్తుల సౌకర్యాలను కల్పించేందుకు రూ.2,750 కోట్లతో సమీకృత టౌన్‌షిప్ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సురక్షితమైన, ఆధ్యాత్మిక అనుభూతిని అందించేలా తిరుపతిలోని అలిపిరి సమీపంలో ఎస్వీ జూపార్కు రహదారి వద్ద సమీకృత యాత్రికుల టౌన్‌షిప్‌ను అభివృద్ధి చేస్తున్నారు. మొత్తం రూ.2,750 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ ప్రాజెక్టులో వసతి, అన్నప్రసాదం, విశ్రాంతి, రవాణా, పార్కింగ్, వైద్య సేవలు, డిజిటల్ సమాచార కేంద్రాలు సహా భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఒకేచోట అందుబాటులోకి తీసుకురానున్నారు. భక్తుల వసతి కోసం రూ.1,332 కోట్లతో నాలుగు బ్లాకుల్లో పది అంతస్తుల చొప్పున మొత్తం 2,700 గదులను నిర్మించనున్నారు. వీటి ద్వారా రోజుకు సుమారు 15 వేల మంది భక్తులకు వసతి కల్పించే అవకాశం ఉంది. తిరుమల కొండపై వసతులపై ఒత్తిడిని తగ్గించడంతోపాటు, తిరుపతిలోనే భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. అన్నదానం అత్యంత పవిత్రమైన సేవ అని పేర్కొన్న ముఖ్యమంత్రి... ఆకలితో వచ్చిన భక్తులకు అన్నప్రసాదం, అలసిపోయిన వారికి వసతి కల్పించడం ద్వారా దేవదేవుడికి సేవ చేసినట్లేనని అన్నారు. ఇందులో భాగంగా రూ.160 కోట్లతో నిర్మించనున్న అన్నప్రసాద కేంద్రంలో ఒకేసారి 6 వేల మంది భక్తులకు ఆహారాన్ని అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల వాహనాల పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు రూ.311 కోట్లతో 4,500 వాహనాలు నిలిపే బహుళ అంతస్తుల పార్కింగ్ సముదాయాన్ని నిర్మిస్తున్నారు. రూ.90 కోట్లతో 30 బస్ బేలతో కూడిన సమీకృత రవాణా టెర్మినల్‌ను ఏర్పాటు చేస్తున్నారు. తిరుపతి నగరంలో పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూ.242 కోట్ల అంచనా వ్యయంతో తొమ్మిది మాస్టర్ ప్లాన్ రహదారులను నిర్మించనున్నారు. మొత్తం 20 కిలోమీటర్ల మేర చేపట్టే ఈ పనుల్లో తుడా రూ.127 కోట్లతో 16.50 కిలోమీటర్లు, టీటీడీ రూ.115 కోట్లతో 3.60 కిలోమీటర్ల రహదారులను అభివృద్ధి చేయనున్నాయి. ఈ రహదారులు జాతీయ రహదారులు 140, 71 మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడంతోపాటు, తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయానికి వెళ్లే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించనున్నాయి.

# వైఎస్ జగన్‌తో పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్ల భేటీ

మేయర్, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థులపై వైఎస్సార్‌సీపీ కసరత్తు చేస్తోంది. ఇప్పటికే నెల్లూరు మేయర్ అభ్యర్థిగా ఆనం విజయ్‌కుమార్ రెడ్డి ఖరారయ్యారు. మిగతా అభ్యర్థులపై వైఎస్ జగన్ చర్చిస్తున్నారు. ఒకట్రెండు రోజుల్లో అభ్యర్థులంతా ఖరారయ్యే ఛాన్స్ ఉంది. కాగా, తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో నిన్న (సోమవారం) పార్టీ అనుబంధ విభాగాల రాష్ట్ర అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు, జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్లతో సమావేశం నిర్వహించారు. స్థానిక ఎన్నికలే అజెండాగా జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా సజ్జల రామకృష్ణారెడ్డి విచ్చేసి దిశానిర్దేశం చేశారు. పార్టీకి ప్రతి అనుబంధ విభాగం కీలకమన్నారు. అన్ని విభాగాలు సమర్థంగా పనిచేసి లక్ష్యాలను సాధించాలన్నారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కడప అమీన్ పీర్ దర్గా ప్రతినిధులు కలిశారు. తాడేపల్లిలోని వైఎస్ జగన్ నివాసంలో కడప అమీన్ పీర్ దర్గా ప్రతినిధులు కలిసి ఉర్సు ఉత్సవాలకు ఆహ్వానం అందించారు. ఈ నెల 24 నుండి జరుగనున్న ఉర్సు ఉత్సవాలకు రావాల్సిందింగా వైఎస్ జగన్‌కు ఆహ్వాన పత్రిక అందజేశారు. వైఎస్ జగన్‌ను కలిసిన వారిలో దర్గా పీఠాధిపతి ఖ్వాజా సయ్యద్ షా ఆరిఫుల్లా హుస్సేనీ, చీఫ్ ముజావర్ అమీరుద్దీన్, ఇతర ప్రతినిధులు ఉన్నారు. దీనిలో భాగంగా వారికి ఉర్సు ఉత్సవాలను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించాలని వైఎస్ జగన్ సూచించారు. 'మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే పవిత్ర స్థలం కడప అమీన్ పీర్ దర్గా. అన్ని వర్గాల ప్రజలు భక్తిశ్రద్ధలతో దర్గాను దర్శించుకుంటారు. హిందూ--ముస్లిం ఐక్యత, పరస్పర గౌరవం, సోదరభావమే మన సమాజ బలం. మత సామరస్యాన్ని మరింత బలోపేతం చేసే వేదికగా ఉర్సు ఉత్సవాలు నిలవాలి. అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి ఉర్సు ఉత్సవాల్లో పాల్గొనాలి. సామరస్య సందేశాన్ని చాటాలి' అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పని చేస్తోంద'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. పరిశ్రమలకు రాష్ట్రంలో అపార అవకాశాలున్నాయి. వాటిని అందిపుచ్చుకొని, ఆంధ్రప్రదేశ్ పురోగతిలో పెట్టుబడిదారులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కాకినాడ జేఎన్టీయూలో సోమవారం జరిగిన సీఐఐ ప్రాంతీయ సదస్సుకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "విశ్రాంత ఉద్యోగుల ప్యారడైజ్ నగరంగా భావించే కాకినాడలో తొలిసారి సీఐఐ ప్రాంతీయ సదస్సు జరగడం ఆనందంగా ఉంది. విశాఖపట్నం తర్వాత రాష్ట్రంలో రెండో ప్రాంతీయ సదస్సుకు కాకినాడ వేదిక కావడం గొప్ప మైలురాయి. కాకినాడ పారిశ్రామిక ప్రగతి చరిత్రలో రూ.6,347 కోట్ల పెట్టుబడులు రావడం కొత్త అవకాశాలకు పునాది వేస్తుంది. ఈ ప్రాంతం మరింత పురోగతి చెందడానికి ఇది ఇంధనంగా పని చేస్తుంది. 16 ఎంఓయూల ద్వారా రూ.4,652 కోట్లు పెట్టుబడులు, రూ.2,090 కోట్లతో పూర్తయిన 4 ప్రత్యేక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు జరగడం శుభసూచకం. ఈ ప్రాజెక్టుల ద్వారా కాకినాడ, చుట్టుపక్కల ప్రాంతాల్లో 18 వేల మందికి ఉపాధి లభించనుంది. ఇది యువతకు ఉపాధి భరోసాను ఇవ్వడంతోపాటు ఎన్నో కుటుంబాలకు ఓ ఆసరాను చూపించే గొప్ప కార్యక్రమంగా నిలిచిపోతుంది.

# ఆత్మకూరు బైపాస్ రోడ్డుకు వాయుపుత్ర మార్గ్‌గా నామకరణం

పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడారు. రూ.8.91 లక్షల వ్యయంతో నిర్మించిన నాలుగు లైన్ల రహదారితో పట్టణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చొరవతో ఈ బైపాస్ రోడ్డు అభివృద్ధి చెందిందని పవన్ కళ్యాణ్ తెలిపారు. ముంబై జాతీయ రహదారి నుంచి ఆత్మకూరు పట్టణానికి బైపాస్ రోడ్డును అనుసంధానం చేస్తున్నామని వివరించారు. రెండున్నర కిలోమీటర్ల మేర బైపాస్ రహదారిని నిర్మిస్తున్నామని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. నెల్లూరు నగరాన్ని అత్యంత సుందరంగా మార్చాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వ్యాఖ్యానించారు. మినీబైపాస్ రోడ్డులో ఐకానిక్ జాతీయ జెండాను ఏర్పాటు చేస్తున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడారు. నుడా ఆధ్వర్యంలో 105 అడుగుల ఎత్తుండే అతిపొడవైన స్థంభంపై జాతీయ జెండాను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడమే తమ లక్ష్యమని కోటంరెడ్డి చెప్పారు. స్వాతంత్ర సమరయోధులు, దండి పోరాట యాత్రల చిత్రాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. నెల్లూరుకు మహానగరాల నుంచి యాత్రికులు వచ్చేంతగా సుందరంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. 'ఐ లవ్ నెల్లూరు'.. అనే నినాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తామని కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారుగ్రామీణ మౌలిక సదుపాయాల బలోపేతమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆత్మకూరు ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేస్తూ, ఎన్‌హెచ్-67 నుంచి ఆత్మకూరు బైపాస్ వరకు రూ. 8.91 కోట్ల వ్యయంతో నాలుగు లేన్స్ రహదారిని అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. మొత్తం 2.2 కిలోమీటర్ల మేర ఆధునిక హంగులతో రూపుదిద్దుకున్న ఈ రహదారికి వాయుపుత్ర మార్గ్ గా నామకరణం చేసినట్లు వెల్లడించారు. మంగళవారం మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి ఆత్మకూరు రహదారిని వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "ఆత్మకూరు ప్రజల చిరకాల స్వప్నమైన చీఎ-67 నుంచి ఆత్మకూరు బైపాస్ వరకు నాలుగు వరుసల రహదారి విస్తరణ పనులు సాకారం కావడం ఎంతో సంతోషకరం. ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు కల్పించడంతో పాటు, ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊతమిచ్చే లక్ష్యంతో మొత్తం రూ. 8.91 కోట్లతో ఈ అభివృద్ధి పనులు చేపట్టాం. గౌరవ దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారి ప్రత్యేక విజ్ఞప్తి మేరకు చేపట్టిన ఈ పనుల్లో భాగంగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ. 6.31 కోట్ల వ్యయంతో 2.2 కిలోమీటర్ల మేర నాలుగు లైన్ల రహదారిని విస్తరించాం. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నిధుల ద్వారా రూ.2.60 కోట్లతో సెంట్రల్ డివైడర్, వీధి దీపాలు, సుందరీకరణ తదితర పనులు చేపట్టనున్నాం. ఆత్మకూరు పట్టణ ప్రజలు నిత్యం జాతీయ రహదారి ఎన్‌హెచ్-67కు చేరుకునేందుకు ఈ మార్గంపైనే ఆధారపడేవారు. ఇరుకైన రహదారి, గుంతల కారణంగా స్థానికులు, విద్యార్థులు, రైతులు రాకపోకల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టడంతో జాతీయ రహదారిని తలపించేలా నాణ్యతకు ప్రాధాన్యమిస్తూ రహదారిని అభివృద్ధి చేశాం.

# ఏజెన్సీ కానిస్టేబుల్ పోస్టుల్లో 75 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా స్పందించారు. 1988లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 109, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 2018లో ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్ 49 ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సి ఉందని పేర్కొన్నారు. 2026లో పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు జారీ చేసిన నియామక నోటిఫికేషన్‌లో ఏజెన్సీ ప్రాంతాల్లో ఎస్టీ రిజర్వేషన్లను అమలు చేయలేదని కవిత ఆరోపించారు. దీంతో ఆదివాసీ, గిరిజన యువత కానిస్టేబుల్ ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఇచ్చిన 2015, 2018, 2022 కానిస్టేబుల్ నియామక నోటిఫికేషన్లలో ఆదివాసీ, గిరిజనులకు ఏజెన్సీ ప్రాంతాల్లో 75 శాతం రిజర్వేషన్లు అమలు చేసి 2026 నోటిఫికేషన్ లో ఇవ్వకపోవడం ఎస్టీల హక్కులను హరించడమేనని పేర్కొన్నారు. తాజా పరిస్థితి వల్ల ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన ఆదివాసీ, గిరిజన యువత 400కు పైగా కానిస్టేబుల్ ఉద్యోగాలు కోల్పోబోయే అవకాశం ఉందన్నారు. హోం శాఖ బాధ్యతలను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకుని ఆదివాసీ, గిరిజన యువతకు సంపూర్ణ న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు. 2026 కానిస్టేబుల్ నియామక నోటిఫికేషన్‌లో అవసరమైన మార్పులు మరియు సవరణలు చేసి ఏజెన్సీ ప్రాంతాల్లో 75 శాతం ఎస్టీ రిజర్వేషన్లను అమలు చేయాలని ఆమె ఎక్స్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఇల్లందు పట్టణంలో ఈ ఏడాది దసరా వేడుకలను ఫారెస్ట్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, కమిషనర్ సందీప్ తెలిపారు. మంగళవారం ఫారెస్ట్ గ్రౌండ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో ఇదే మైదానంలో దసరా ఉత్సవాలు నిర్వహించేవారని, అనంతరం జేకే కాలనీలోని సింగరేణి గ్రౌండ్‌కు మార్చినట్లు గుర్తుచేశారు. పట్టణ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని తిరిగి ఫారెస్ట్ గ్రౌండ్‌లో నిర్వహించాలని నిర్ణయించినట్లు వివరించారు. మైసూర్ దసరా ఉత్సవాలను తలపించేలా ఏర్పాట్లు చేస్తున్నామని, ఒకే రోజు నిర్వహించే వేడుకల్లో సంప్రదాయబద్ధంగా జమ్మి పూజ, రావణ దహనంతో పాటు జబర్దస్త్ కళాకారుల వినోద కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ప్రజలు కుటుంబ సమేతంగా పాల్గొనేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రీ-సర్వే

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా,అక్టోబర్ 13, 2026** : భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడంతో పాటు భూముల హద్దులను పక్కాగా నిర్ధారించి, భూ రికార్డులలో పారదర్శకత లక్ష్యంగా ప్రభుత్వం రీ-సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూరు మండలం కోనంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సుకు మండల తహసిల్దార్ మల్లికార్జున్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే లో భాగంగా జిల్లాలోని ప్రతి మండలంలో తొలి విడతగా 2 గ్రామాలను ఎంపిక చేసి ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాత భూ రికార్డులలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, భూముల విస్తీర్ణం, హద్దులు, యాజమాన్య వివరాలకు సంబంధించి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. కొన్ని సందర్భాలలో వాస్తవంగా ఉన్న భూమి కంటే రికార్డులలో ఎక్కువ విస్తీర్ణం నమోదవడం, భూమి ఎక్కువగా ఉన్నప్పటికీ రికార్డులలో తక్కువగా నమోదవడం, భూ ఆక్రమణలు, హద్దుల వివాదాలు, గ్రామాల సరిహద్దులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని. రీ-సర్వే ద్వారా ప్రతి భూమిని క్షేత్రస్థాయిలో కొలిచి, హద్దులను సాంకేతిక పరికరాల సహాయంతో వాస్తవ విస్తీర్ణాన్ని నిర్ధారించి సంబంధిత రికార్డులు, మ్యాపులను సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల సరిహద్దులలో ప్రభుత్వ భూములు, ఇతర భూముల ఆక్రమణలకు సంబంధించిన సమస్యలను రీ-సర్వే ద్వారా గుర్తించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రీ-సర్వే నిర్వహించే తేదీకి సంబంధించి భూయజమానులకు ముందుగానే నోటీసులు అందజేయడం జరుగుతుందని, భూముల కొలతలు నిర్వహించే



తేదీకి కనీసం వారం రోజుల ముందే సమాచారం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నోటీసులో పేర్కొన్న తేదీన భూయజమానులు తప్పనిసరిగా తమ భూముల వద్ద అందుబాటులో ఉండాలని, వాస్తవ హద్దులను సర్వే సిబ్బందికి చూపించి, రికార్డులలో నమోదైన విస్తీర్ణం, క్షేత్రస్థాయిలో ఉన్న విస్తీర్ణాన్ని పరిశీలించుకోవాలని తెలిపారు. రీ-సర్వే పూర్తయిన అనంతరం ప్రతి భూమికి సంబంధించిన హద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలతో మ్యాపులు రూపొందిస్తామని, భవిష్యత్తులో భూముల క్రయవిక్రయాలు జరిగినప్పుడు సంబంధిత రికార్డులు, మ్యాపుల ఆధారంగా భూమి బదిలీ వివరాలను నమోదు చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. తద్వారా భూముల హద్దుల విషయంలో తలెత్తే వివాదాలను తగ్గించడంతో పాటు, భూముల యాజమాన్య వివరాలను స్పష్టంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. భూముల రికార్డుల నిర్వహణ మరింత పారదర్శకంగా మారుతుందని తెలిపారు. భూయజమానుల సహకారం ఉంటే నిర్ణీత సమయంలో సర్వే పూర్తి చేసి, సంబంధిత మ్యాపులను సిద్ధం చేయడంతో పాటు, నిబంధనల ప్రకారం కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల జారీకి చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. జిల్లాలోని నెన్నెల మండలంలోని 2 గ్రామాలలో, తాండూరు మండలంలోని రాంపూర్ గ్రామంలో



రీ-సర్వే నిర్వహించగా, సుమారు 95 శాతం వరకు సమస్యలు పరిష్కారమయ్యాయని, వారసత్వంగా వచ్చిన భూముల పంపకం, కుటుంబ సభ్యుల మధ్య భూముల వాటాల విషయంలో ఒప్పందాలు లేకపోవడం వంటి కొన్ని సమస్యలు మినహా, అనేక భూ వివాదాలను పరిష్కరించేందుకు రీ-సర్వే దోహదపడిందని తెలిపారు. అంతకుముందు మండల కేంద్రంలో కొనసాగుతున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను పరిశీలించి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. గోదావరి పుష్కర ఘాట్ పనులను మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి పరిశీలించి పనులు వేగవంతం చేయాలని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ 2.0 పథకం పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి ప్రతి ఇంటికి నిరంతరం త్రాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని సోమనపల్లి లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ నిరసనలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి




**మహేశ్వరం, అక్టోబర్ 13, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి** : ఏఐసీసీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు ఢిల్లీ రాజధాని లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి పాల్గొన్నారు. ఓటు చోరీ కి పాల్పడుతున్న కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని ఆయన అన్నారు. ప్రస్తుత ఎన్నికల కమిషన్ వ్యవహార శైలి పక్షపాతంగా ఉందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, భారత రాజ్యాంగాన్ని కాపాడడానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పనిచేస్తుందని జంగారెడ్డి అన్నారు. బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతామని ఆయన హెచ్చరించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలి డిపిఓ అనుష

**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గ ప్రతినిధి)అశ్వాపురం అక్టోబర్ 13:**-అశ్వాపురం: మొండికుంట గ్రామపంచాయతీని జిల్లా పంచాయతీ అధికారి అనూష సందర్శించి పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలపై ఆరా తీశారు. నూతన పింఛన్లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను పరిశీలించి, అర్హులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ముత్యాలరావు, సర్పంచ్ మర్రి సంధ్యమల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంధ్య తదితరులు పాల్గొన్నారు.





## చండీ హోమం నిర్వహించిన గ్రామ సర్పంచ్ వట్టెల పుష్పమ్మ మల్లేష్ యాదవ్



**మహేశ్వరం, అక్టోబర్ 13,పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి** : మన్ సాన్ పల్లిలో ఆంజనేయస్వామి దేవాలయం వద్ద నిర్వహించిన చండీ హోమంలో గ్రామ సర్పంచ్ వట్టెల పుష్పమ్మ మల్లేష్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దుర్గామాతను వేడుకున్నారు. ప్రతి ఇంట్లో కష్టాలు తొలగి సిరిసంపదలు కలగాలని కోరుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంది అరుణ రమేష్, ఉప సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బురమోని నరసింహ యాదవ్, వార్డు సభ్యులు ఆంజనేయులు గౌడ్, సురేష్ కృష్ణ, రాజు యాదవ్ గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## చింతిర్యాలకాలనీ గ్రామపంచాయతీలో పర్యటించిన డీపీఓ అనూష



**భద్రాద్రి కొత్తగూడెం (పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గం ప్రతినిధి) అశ్వాపురం అక్టోబర్ 13:**- జిల్లా పంచాయతీ అధికారి అనూష చింతిర్యాలకాలనీ పంచాయతీ పరిధిలో చేయూత పెన్షన్ విచారణ నిమిత్తం గ్రామపంచాయతీలో పర్యటించడం జరిగింది గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. గ్రామంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు,ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ముత్యాలరావు,ఉప సర్పంచ్ వెన్న అశోక్ కుమార్, కార్యదర్శి జ్యోతి పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొందిగూడెం గ్రామపంచాయతీలో వీబీజీ రామ్‌జీ పథకం పనులు ప్రారంభం



**భద్రాద్రి కొత్తగూడెం,పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గ (ప్రతినిధి-వల్లెపోగు రాము) అశ్వాపురం అక్టోబర్ 13:**- గొందిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని తెల్ల రాళ్ల గుట్ట వద్ద సర్పంచ్ “తాటి వెంకటలక్ష్మి’ఆధ్వర్యంలో ‘వీబీజీ రామ్‌జీ పథకం”పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఈ పథకం కింద గ్రామాభివృద్ధికి ఉపయోగపడే అనేక మంచి కార్యక్రమాలను చేపట్టాలని, ప్రజలందరూ ఈ పథకంలో భాగస్వాములై గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంగయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ నేతలు



**మహేశ్వరం, అక్టోబర్ 13, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి** : ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు ఢిల్లీలో జరిగిన నిరసన కార్యక్రమం విజయవంతం కావడంతో జిల్లా నేతలు సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్ కార్యాచరణ, పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై పలు సూచనలు, మార్గదర్శకాలు సీఎం రేవంత్ రెడ్డి జిల్లా నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## అడవి పందిని ఢీకొని మృతి



**పోరు తెలంగాణ లక్షెట్ పేట అక్టోబర్ 13** : లక్షెట్ పేట మండలం గుల్లకోట స్టేజి సమీపంలో అడవిపందిని ఢీకొని బైక్ బైక్ పై వస్తున్న దుర్గం రాములు అనే 48 సంవత్సరాల వ్యక్తి మృతి చెందాడు. మృతుని స్వగ్రామం దౌడేపల్లి. ఐకెపిలో సి ఎ గా పని చేస్తున్నాడు. నిన్న ఉదయం నాలుగు గంటలకు అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ కి చెందిన కొంతమంది ఏజెంట్లతో కలిసి విజయవాడ దైవదర్శనం కి వెళ్తున్న అని చెప్పి ఇంటి నుండి తన బైక్ పై వెళ్లి బైక్ మంచిర్యాల రైల్వే స్టేషన్ లో పెట్టి విజయవాడ దైవదర్శనం ముగించుకుని అర్ధరాత్రి ఒంటిగంట దాటిన తర్వాత ట్రైన్ దిగి తన బైక్ పై దౌడేపల్లి స్వగ్రామానికి వస్తున్న క్రమంలో గుల్లకోట స్టేజ్ సమీపంలోని రహదారిపై అడవి పంది అడ్డు రావడంతో దాన్ని తప్పించబోయి అడవి పంది ఢీకొని కిందపడి తలకు బలమైన రక్తపు గాయమై అక్కడికక్కడ చనిపోయాడు మృతునికి భార్య ఇద్దరు కుమారుల సంతానం కలరు మృతుని భార్య సుభాషిని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతుంది అని లక్షెట్ పేట ఎస్ఐ గోపతి సురేష్ తెలిపాడు.

## ఓదెల బతుకమ్మ ఘాట్ సందర్శించిన డి ఎల్ పి ఓ దేవకీ దేవి





**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి** : పెద్దపెల్లి జిల్లా అక్టోబర్ 13 ఓదెల మండల కేంద్రంలో బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేయుటకు సౌకర్యంగా ఉండడానికి స్థానిక సర్పంచ్ డాక్టర్ కనికిరెడ్డి సతీష్ 6 లక్షలతో నూతనంగా నిర్మించిన బతుకమ్మ ఘాట్ ను మంగళవారం డిఎల్ పి ఓ దేవకి దేవి సందర్శించి సర్పంచ్ పాలకవర్గాన్ని అభినందించారు.ఈ సందర్భంగా డి ఎల్ పి ఓ మాట్లాడుతూ బతుకమ్మ ఘాట్ , చెరువు కట్ట వద్ద లైటింగ్ సిస్టం, చెట్లు ఆహ్లాదకర వాతావరణం బాగుందని అన్నారు వీరి వెంట మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ రెడ్డి గ్రామ కార్యదర్శి వెంకట లక్ష్మణ్ ఉన్నారు.

## అశ్వాపురంలో పోక్సో కేసు నమోదు నిందితుడు రాయల కోటయ్యకు రిమాండ్

**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గ (ప్రతినిధి) అశ్వాపురం అక్టోబర్ 13:**- అశ్వాపురం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికకు సంబంధించిన ఘటనపై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, ఈ ఘటనకు సంబంధించి అక్టోబర్ 3న క్రైమ్ నంబర్ 150/2026తో కేసు నమోదైంది. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), 2023లోని పలు సెక్షన్లతో పాటు పోక్సో చట్టం, 2012లోని సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ కేసులో రాయల కోటయ్యను నిందితుడిగా పేర్కొనగా, ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకుని మణుగూరు న్యాయస్థానంలో హాజరుపరిచిన అనంతరం భద్రాచలం సబ్ జైలుకు తరలించినట్లు అశ్వాపురం ఎస్సై బి శాంతి తెలిపారు..

## చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి రూ.5,లక్షల 60 వేల రూపాయల నిధులతో వైద్య పరికరాల ఏర్పాటు

### పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ఐటిడిఎ పిఓ శ్రీ రాహుల్



**చర్ల అక్టోబర్ 13 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు** : చర్ల మండలం, ప్రభుత్వ పీహెచ్‌డీ ఆసుపత్రిలో భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు , భద్రాచలం ఐటీడీఏ పీఓ బి. రాహుల్ సహకారంతో చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.5,60,000 రూ,,ల నిధులతో వైద్య పరికరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, ఈ వైద్య పరికరాలు గిరిజన, గిరిజనేతర ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్లు ప్రారంభం కావడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు స్థానికంగానే వైద్య సేవలు పొందే అవకాశం కలిగిందన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో అభివృద్ధి పనులను మరింత ముందుకు తీసుకెళ్తామని, రానున్న రోజుల్లో ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేయడంతో పాటు త్వరలోనే రోడ్డు నిర్మాణ పనులు కూడా ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామారావు పేట లో సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సు





**పోరు తెలంగాణ మంచిర్యాల, అక్టోబర్ 13** : జైపూర్ మండలం రామారావు పేట గ్రామపంచాయతీలో 13/10/2026 మంగళవారం రోజు సర్పంచ్ పులి రాజశేఖర్ అధ్వర్యంలో సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సులో భాగంగా గ్రామ సభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆర్డీవో శ్రీనివాస్ రావు ,ఏ డి శ్రీనివాస్ , ఎంపిడిఓ శ్రీపతి బాపు రావు , ఎమ్మార్వో వనజ రెడ్డి ,డిప్యూటీ తహసీల్దార్ సంతోష్ ,సర్వేయర్ రామస్వామి , ఆర్ ఐ తిరుపతి ,ఉప సర్పంచ్ నామాల నాగరాజు ,జీపీవో నవీన్ ,పంచాయతీ కార్యదర్శి రజిత ,వార్డు సభ్యులు గ్రామ ప్రజలు,రైతులు గ్రామ అధికారులు పాల్గొనడం జరిగింది.

## తుమ్మలచెరువును పర్యాటక రంగంగా అభివృద్ధి చేయాలి

### సర్పంచ్....మర్రి సంధ్య



**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గ ప్రతినిధి)అశ్వాపురం అక్టోబర్ 13** :- అశ్వాపురం మండలం లో చేయూత పెన్షన్ల వెరిఫికేషన్ కు విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా పంచాయతీ అధికారి మరియు జిల్లా టూరిజం డెవలప్మెంట్ ఆఫీసర్ అనూష గారిని కలిసి వినతి పత్రం అందజేసిన మొండికుంట సర్పంచ్ మరి సంధ్య.. కాకతీయుల కాలం నాటి నిర్మించిన తుమ్మలచెరువు పర్యాటక రంగంగా తీర్చిదిద్దడానికి అన్ని విధాలుగా అనుకూలంగా ఉంటుందని అలాగే తుమ్మలచెరువుకు రోడ్డు సౌకర్యం, అలుగుతూము దగ్గర హై లెవెల్ బ్రిడ్జి, స్టీమర్లు పర్యాటకుల కొరకు ఘాట్ నిర్మాణం,గెస్ట్ హౌస్ నిర్మాణం, కూర్చోవడానికి బల్లలు ఏర్పాటు తదితర పర్యాటక రంగానికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఈరోజు కోరనైనది. తుమ్మలచెరువు పర్యాటక రంగంగా అభివృద్ధి చేయడానికి డిపిఓడ టూరిజం అభివృద్ధి అధికారిని సానుకూలంగా స్పందించి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## అయ్యప్ప స్వామి సన్నిధికి ఒక లక్ష యాభై వేల రూపాయల విరాళం



**మహేశ్వరం, అక్టోబర్ 13, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి** : మహేశ్వరం మండల పరిధిలోని పడమటి తండా గ్రామంలో అయ్యప్ప స్వామి సన్నిధి ఏర్పాటుకు ఓ బి సి మోర్చా కార్యదర్శి, మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్ 150,000 ల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. అయ్యప్ప స్వామి సన్నిధి ఏర్పాటుకు ముందుకు వచ్చిన కుండే వెంకటేష్ కి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పడమటి తండా గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్, భాస్కర్, సురేష్, బొమ్మ దేవేందర్, మోహన్, బాబూలాల్, మధు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్-2026 ప్రక్రియను వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య





**పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా,అక్టోబర్ 13, 2026** : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2026 లో భాగంగా మ్యాపింగ్ కాని, అనమలిస్ ఓటర్ల నుండి ధ్రువపత్రాల స్వీకరణ, పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని కాసిపేట మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఎస్ ఐ ఆర్ ప్రక్రియ నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ 2026 హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎన్నికల సంబంధిత పనులలో ఎలాంటి జాప్యం జరగకుండా బూత్ స్థాయి అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని తెలిపారు. మండలంలోని దేవాపూర్ గ్రామపంచాయతీని సందర్శించి గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, పంచాయతీ రికార్డులు, ఇతర పరిపాలనా అంశాలను పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడంతో పాటు, గ్రామపంచాయతీ పరిధిలోని రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎస్ఐఆర్ - 2026 ప్రక్రియలో భాగంగా బిఎల్ఓలు సేకరించిన ఎస్ఐఆర్ ఫారాలను క్షుణ్ణంగా ధ్రువీకరించి, సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఫారాల పరిశీలన, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. విధులలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ-పంచాయతీ పోర్టల్ ద్వారా నిరుద్యోగ యువత నమోదు కోసం అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం ధ్రువీకరించి, అర్హులైన వారికి సంబంధిత సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పన్నుల వసూళ్లను లక్ష్యాలకు అనుగుణంగా చేపట్టాలని, పంచాయ ‌ తీ ఆదాయ వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, గ్రామ అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల సమీకరణపై దృష్టి సారించాలని తెలిపారు. పశు వైద్యశాల సందర్శించి అందిస్తున్న సేవలను పరిశీలించారు. పశుపోషకులకు అవసరమైన పశువైద్య సేవలు సకాలంలో అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న వి.ఓ. నూతన భవనాలను పరిశీలించి, నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఈ పర్యటనలో మండల తహసిల్దార్ సునీల్ పాండే, దేవాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ సిడాం రాందాస్, గ్రామ పంచాయతీ అధికారులు, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని కలిసిన మహేశ్వరం ముస్లిం కమిటీ నాయకులు



**మహేశ్వరం, అక్టోబర్ 13, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి** : మహేశ్వరం పట్టణ ముస్లిం కమిటీ నూతన కార్యవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ముస్లింల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ముస్లిం కమిటీ అధ్యక్షుడు సయ్యద్ ఆదిల్ అలీ, ఉపాధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ జావిద్, షేక్ అస్లాం బావజీర్,ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ అబ్దుల్ సత్తార్, వక్ఫ్ బోర్డ్ రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ సమీర్, ఉపాధ్యక్షులు కార్యదర్శి మొహమ్మద్ అబ్దుల్ కలేక్, సహాయ కార్యదర్శులు షేక్ అహ్మద్, మహమ్మద్ మోయిన్ ఖాన్, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా, జామా మజీద్ మౌజన్ సహాబ్ మహమ్మద్ ముస్తాక్ ఖాదిరి, మస్జిద్ ఏ మన్నాన్ ఇమాం సహాబ్ మహమ్మద్ సజ్జద్ అన్వర్, గ్రామ యువకులు సయ్యద్ జావిద్ అలీ, మహమ్మద్ రియాజ్, మహమ్మద్ అబ్దుల్ నవాజ్ పాల్గొన్నారు.

# రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గ ప్రతినిధి-వల్లెపోగు రాము)ఆల్లపల్లి అక్టోబర్ 13:-** ఆల్లపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు రేగా వీరాభిమాని ఎండీ.ఆదామ్ సోదరుడు మహ్మద్ రఫీఖ్ రిసెప్షన్ వేడుకకు హాజరైన నూతన వరుడును ఆశీర్వదించిన.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు గారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ బౌద్ధ దమ్మ దీక్ష కు 70 వసంతాలు పూర్తి





**పోరు తెలంగాణ నెక్కొండ అక్టోబర్ 13** : అక్టోబర్14 2026 నాగపూర్ లో దీక్ష భూమిలో జరుగుతున్న 70 వ వసంతాల ధర్మదీక్ష ఉత్సవాల సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత. భారతరత్న. చిన్న రాష్ట్రాల ప్రదాత. విశ్వ విజ్ఞాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. 14 అక్టోబర్ 1956 వ తేదీన అశోక విజయదశమి రోజున 5 లక్షల మంది అనుచరులతో వారి సమక్షంలో మహారాష్ట్రలోని నాగపూర్ లో దీక్ష భూమి మైదానంలో ప్రముఖ బౌద్ధ బిక్షువు బదంత చంద్రమణి మహాస్థ వీర్ చేతుల మీదుగా బౌద్ధ మత స్వీకరణ దమ్మ దీక్ష తీసుకుని 14 అక్టోబర్ 1956 రోజుకు సరిగ్గా నేటికీ 70 వసంతాలు పూర్తి అయినది. పంచశీల కండువా ధరించి 22 దమ్మ దీక్ష ప్రతిజ్ఞ లు చేయడం జరిగింది. నాగపూర్ ప్రాంతంలోని నాగ జాతి ప్రజలు అప్పటికే బుద్ధుని బోధనలు అనుసరిస్తూ ఆచరించడాన్ని స్ఫూర్తిగా తీసుకుని బౌద్ధ దీక్ష తీసుకోవడం జరిగింది. నాటి నుండి నేటి వరకు ఈ రోజున మహారాష్ట్రలోని దీక్ష భూమిలో దేశంలోని నలుమూలల నుండి అంబేద్కర్ వాదులు. బౌద్ధులు లక్షలాదిమందిగా దమ్మ దీక్ష కార్యక్రమానికి హాజరు అవుతారు. పంచశీల . 22 దమ్మ దీక్ష ప్రతిజ్ఞలుడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బౌద్ధ దమ్మ దీక్ష సమయంలో పంచశీల అనగా 5 నియమ నిబంధనలతో కూడిన 5 రంగులతో కూడిన కండువాను ధరించడం జరిగింది. మరియు 22 ప్రతిజ్ఞలు చేయడం జరిగింది. పంచశీల మరియు 22 ప్రతిజ్ఞలకు అనుగుణంగా అంబేద్కర్ తన జీవితాంతం తాను చేసిన ప్రతిజ్ఞలకు కట్టుబడి జీవించడం జరిగింది. ఇవి నైతిక విలువలతో కూడిన ప్రతిజ్ఞ నిబంధనలు.అందులో జీవ హింస చేయరాదు.అబద్ధం ఆడరాదు. ఇతరులను మోసం చేయరాదు. మత్తు పదార్థాలు సేవించరాదు. వ్యభిచారం చేయరాదు. శాంతి. సమానత్వం. ప్రేమ. కరుణ. దయ. ప్రజ్ఞ కలిగి ఉండాలి. ఇవి ప్రతి వ్యక్తి జీవితంలో చాలా ముఖ్యమైన సూత్రాలు. జీవితం మంచి మార్గంలో నడవడానికి అనుసరించే నియమాలు. కనుక నేటి ప్రజలు అంబేద్కర్ గారి యొక్క ఆలోచన విధానం అనుసరించిన జీవితం నేటి తరం వారికి ఆదర్శం. అంబేద్కర్ గారు ధర్మదీక్ష తీసుకొని నేటికి సరిగ్గా 70 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా ప్రతి ఒక్కరి జీవితాలలోదమ్మ దీక్ష నియమాలు పాటించాలని అనుసరించి ఆచరించాలని అంబేద్కర్ వాదులకు అభిమానులకు దళిత విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ ఈదునూరి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు

# పాల్వంచ మండల ఫోటోగ్రఫీ అధ్యక్షుడిగా కొత్తపల్లి రాజారావు

అప్పారావుపై 14 ఓట్ల మెజారిటీతో ఘన విజయం

ప్రధాన కార్యదర్శిగా నామ నరేష్, కోశాధికారిగా షేక్ రఫీ ఎన్నిక



**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, అక్టోబర్ 13(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** పాల్వంచ ఫోటోగ్రఫీ అసోసియేషన్ మండల అధ్యక్ష ఎన్నికల్లో కొత్తపల్లి రాజారావు ఘన విజయం సాధించారు. స్థానిక పెద్దమ్మతల్లి ఆలయం సమీపంలోని ఏఎస్ఎన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఎన్నికల్లో ప్రత్యర్థి అప్పారావుపై రాజారావు 14 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా నామ నరేష్, కోశాధికారిగా షేక్ రఫీ ఎన్నికయ్యారు. ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం నూతన అధ్యక్షుడు కొత్తపల్లి రాజారావు మాట్లాడుతూ.. మండలంలోని ఫోటోగ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఫోటోగ్రఫీ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సభ్యులకు పరిచయం చేస్తూ, వారి వృత్తి నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక వర్క్‌షాప్‌లు నిర్వహిస్తానని తెలిపారు. ఫోటోగ్రాఫర్ల ఐక్యత, అభివృద్ధికి కృషి చేస్తూ అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేస్తానని పేర్కొన్నారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మైలవరపు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి జిల్లపెల్లి నాగరాజు, కోశాధికారి పామర్తి శోభన్‌బాబు, ఎన్నికల కమిటీ సభ్యులు మోహన్, రాజేష్, రాంబ్రహ్మం పాల్గొన్నారు. అలాగే ఫోటోగ్రాఫర్లు రాము, కుమార్, దుర్గాప్రసాద్, వీరబాబు, నరసింహారావు తదితరులు హాజరయ్యారు.

# స్పైసీ రెస్టారెంట్‌పై సమరభేరి!

500 మందితో బీఆర్ఎస్, టీఆర్పీ సంయుక్త నిరసన ర్యాలీ

నిబంధనల ఉల్లంఘనలు, కార్మికుడిపై దాడి, పన్నుల ఎగవేత ఆరోపణలపై అధికారులకు ఫిర్యాదు

న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు.. బీఆర్ఎస్, టీఆర్పీ నేతల స్పష్టీకరణ





**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, అక్టోబర్ 13(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం)** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని స్పైసీ రెస్టారెంట్ యాజమాన్యంపై వచ్చిన ఆరోపణలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. రెస్టారెంట్ నిర్వహణలో నిబంధనల ఉల్లంఘనలు జరుగుతున్నాయని, కార్మికుడిపై దాడి చేశారని, కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్, టీఆర్పీ పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. సుమారు 500 మంది పాల్గొన్న ఈ ర్యాలీ దమ్మపేట సెంటర్ నుంచి ప్రారంభమై సంబంధిత ప్రభుత్వ కార్యాలయాల వరకు సాగింది.

**కార్మికుడికి న్యాయం చేయాలంటూ గళమెత్తిన నేతలు**

స్పైసీ రెస్టారెంట్ యజమాని నాగేశ్వరరావు కార్మికుడిపై దాడి చేసినట్లు నిరసనకారులు ఆరోపించారు. కార్మికుల ఆత్మగౌరవానికి భంగం కలిగించే చర్యలను సహించేది లేదని, బాధితుడికి న్యాయం జరిగేలా అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారాన్ని ఒక పేద కార్మికుడి ఆత్మగౌరవానికి సంబంధించిన అంశంగా పరిగణిస్తున్నామని, న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు.

**గాంధీ జయంతి రోజున మాంసాహార విందుపైనా అభ్యంతరం**

అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున రెస్టారెంట్‌లో మాంసాహార విందు నిర్వహించారని, ఇది ఉద్దేశపూర్వకంగా జరిగిందని నిరసనకారులు ఆరోపించారు. ఈ అంశంపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టాలని కోరారు. గాంధీ జయంతి ప్రాధాన్యత, ఆ రోజు పాటించాల్సిన సంప్రదాయాల విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు.

**నిబంధనల ఉల్లంఘనలపై సమగ్ర విచారణకు డిమాండ్**

రెస్టారెంట్ నిర్వహణకు సంబంధించి పలు తీవ్రమైన ఆరోపణలను నిరసనకారులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపాలిటీ డ్రైనేజీని ఆక్రమించారని, పాత ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణాన్ని పార్కింగ్ కోసం వినియోగిస్తున్నారని వారు ఆరోపించారు. అదేవిధంగా, రెస్టారెంట్‌లో పనిచేస్తున్న 80 మందికి పైగా కార్మికులకు పీఎఫ్ చెల్లింపులు చేయడం లేదని, జీఎస్టీ ఎగవేతకు సంబంధించి కార్మికుల బ్యాంకు ఖాతాలను ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు కూడా చేశారు. రెస్టారెంట్‌కు అవసరమైన అగ్నిమాపక శాఖ అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలించాలని, రహదారిపై విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన వ్యవహారంపైనా సంబంధిత అధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలన్నింటిపై సంబంధిత శాఖలు స్వతంత్రంగా విచారణ జరిపి, వాస్తవాలను నిర్ధారించిన అనంతరం చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని నిరసనకారులు కోరారు.

**మూడు ప్రభుత్వ కార్యాలయాల్లో ఫిర్యాదులు**

భారీ ర్యాలీ అనంతరం నిరసనకారులు టీజీ ఎన్‌పీడీసీఎల్ కార్యాలయం, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌లలో లిఖితపూర్వక ఫిర్యాదులు అందజేశారు. విద్యుత్ శాఖ, మున్సిపల్ అధికారులు, పోలీసు యంత్రాంగం తమ పరిధిలోని అంశాలపై తక్షణమే స్పందించి విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కేవలం ఫిర్యాదులు స్వీకరించడంతోనే సరిపెట్టకుండా, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి ఆరోపణల్లో నిజానిజాలను వెలికితీయాలని వారు కోరారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ ఆస్తుల సంరక్షణ, పన్నుల చెల్లింపులు, ప్రజా భద్రత వంటి అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావివ్వకూడదని పేర్కొన్నారు.

**న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గేది లేదు!**

ఒక కార్మికుడికి జరిగిన అన్యాయంపై గొంతెత్తడమే కాకుండా, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై అధికారులను బాధ్యత వహించేలా చేయడమే తమ ఉద్యమ లక్ష్యమని బీఆర్ఎస్, టీఆర్పీ నాయకులు తెలిపారు. సంబంధిత శాఖలు తక్షణమే స్పందించి విచారణ జరపకపోతే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన ర్యాలీలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, కనగాల బాలకృష్ణ, దాసరి నాగేశ్వరరావు, ముత్యాల ప్రవీణ్, అలివేలు, గాంధీనగర్ దుర్గ, కుంపటి శివ, సాయి, చెన్నూరి కృష్ణతో పాటు టీఆర్పీ పార్టీ నాయకులు అటికెటి శంకర్, మల్లెల వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు. అధికారుల విచారణలో ఆరోపణలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నది నిరసనకారుల ప్రధాన డిమాండ్. పేద కార్మికుడికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని వారు ప్రకటించారు.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి




**పోరు తెలంగాణ మంచిర్యాల జిల్లా అక్టోబర్ 13, 2026** : మంచిర్యాల జిల్లాలో మంగళవారం మధ్యాహ్నం జరిగిన సింగరేణి కార్మిక గర్జన సభలో విశ్రాంత ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులను కోరారు. 1998 ఒప్పందం ప్రకారం పెంచాల్సిన కోల్ మైన్స్ పెన్షన్ 28 ఏళ్లుగా పెరగకపోవడంతో సుమారు 80 వేల మంది విశ్రాంత ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పెన్షన్ పెంచి సమస్యలు పరిష్కరించాలని జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య డిమాండ్ చేశారు. నాయకులు సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు పినపాక ఎమ్మెల్యే, పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు అక్టోబర్ 13:లిపోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు** : సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న కీలక నిర్ణయాలపై పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతూ, వారి ఆర్థిక భద్రత, ఉద్యోగ భద్రత, వైద్య సదుపాయాలు, గృహ వసతి తదితర అంశాలపై సానుకూల నిర్ణయాలు తీసుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్కకి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సింగరేణి కార్మికుల సంక్షేమానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలను ప్రకటించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా కార్మికులు ఎదురుచూస్తున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం కార్మిక కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు.

**సింగరేణి కార్మికుల ఆదాయపు పన్నుపై కీలక నిర్ణయం**

సింగరేణి కార్మికులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఆదాయపు పన్ను సమస్యపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కార్మికులకు పెద్ద ఊరటనిస్తుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. సింగరేణి సంస్థలోని ఉద్యోగులకు చెల్లిస్తున్న విధంగానే కార్మికులందరికీ కూడా సంస్థ నుంచే ప్రభుత్వానికి ఆదాయపు పన్ను చెల్లించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న తమ సమస్యకు పరిష్కారం లభించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడంపై సింగరేణి కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.

**15 రోజుల్లో పెండింగ్ కారుణ్య నియామకాలు పూర్తి**

సింగరేణిలో పెండింగ్‌లో ఉన్న సుమారు 250 నుంచి 300 మంది ఆధారిత ఉద్యోగుల నియామక ప్రక్రియను 15 రోజుల్లో పూర్తి చేసి, అర్హులకు నియామక ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం కార్మిక కుటుంబాలకు ఊరటనిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఉద్యోగుల పేర్లలో మార్పులు, ఇతర వివరాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సుమారు 136 దరఖాస్తులను మానవీయ కోణంలో పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు.

**కార్మికుల సొంతింటి కల సకారం దిశగా చర్యలు**

సింగరేణి సంస్థకు సంబంధించిన భూముల విషయంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు స్వాగతించదగినవని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే సింగరేణి పరిధిలో వినియోగంలో లేని భూములను గుర్తించి, ఉద్యోగులు, కార్మికుల కోసం 'నెహ్రూ హౌసింగ్ కాలనీలు' ఏర్పాటు చేయడం ద్వారా పదవీ విరమణ సమయానికి ప్రతి కార్మికుడికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు. శిథిలావస్థకు చేరిన పాత క్వార్టర్ల స్థానంలో కొత్త గృహాలను నిర్మించాలనే ఆలోచన కూడా కార్మికుల నివాస సమస్యల పరిష్కారానికి తోడ్పడుతుందని తెలిపారు సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లోని గ్రామాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం వల్ల కార్మిక కుటుంబాలతోపాటు స్థానిక ప్రజలకు కూడా ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.

**దసరా బోనస్‌తో కార్మిక కుటుంబాలకు ఆర్థిక భరోసా**

సింగరేణి సంస్థ సాధించిన లాభాల్లో 34 శాతం వాటాను శాశ్వత ఉద్యోగులకు దసరా బోనస్‌గా చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించడం కార్మికుల శ్రమకు తగిన గుర్తింపునివ్వడమేనని ఎమ్మెల్యే అన్నారు. కార్మికుల భద్రత కోసం ప్రతి ఆరు నెలలకు ఒకసారి సేఫ్టీ కిట్లు అందించడం, ప్రమాద బీమా సదుపాయాలను పటిష్టం చేయడం, కాంట్రాక్టు కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వడం వంటి చర్యలు కార్మికుల భద్రతకు మరింత భరోసా కల్పిస్తాయని పేర్కొన్నారు.

**సింగరేణి ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు.**

సింగరేణి అధికారులకు పనితీరు ఆధారిత ప్రోత్సాహక వేతనం కల్పించే అంశం కూడా సంస్థలో పని సామర్థ్యాన్ని పెంపొందించేందుకు తోడ్పడుతుందని పేర్కొన్నారు.

**ఉప ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు**

సింగరేణి కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాల ఆర్థిక భద్రత, సింగరేణి ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య





**పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా,అక్టోబర్ 13, 2026:** గ్రామపంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం బూదకలాన్ గ్రామపంచాయతీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేందుకు ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్‌ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని, గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీకి నూతన భవన నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన స్థల సేకరణపై మండల తహసిల్దార్, అధికారులతో సమీక్షించి స్థల సమస్యను పరిష్కరించారు. గ్రామంలో నిర్మించిన కల్వర్టును, అవెన్యూ ప్లాంటేషన్‌ను పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పచ్చదనం పెంపొందించడం, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీల పరిధిలో అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు. ఈ పర్యటనలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రేణుకుంట్ల మహేందర్, మండల పంచాయతీ అధికారి కృష్ణవేణి, సర్పంచులు దాడి నగేష్, వంగ రాములు, సాగర్ల లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ ఆదర్శ పాఠశాల

# విద్యార్థి కుస్తీలో కంచు పతకం!

70వ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో హేమచంద్ర స త్తా.. పాల్వంచకు గర్వకారణం!




**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, అక్టోబర్ 13(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** తెలంగాణ రాష్ట్రస్థాయి 70వ ఎస్‌జీఎఫ్ కుస్తీ పోటీల్లో అండర్ 14 విభాగంలో పాల్వంచ ఆదర్శ పాఠశాలకు చెందిన ఏడో తరగతి విద్యార్థి బి.హేమచంద్ర ప్రతిభ చాటాడు. మంగళవారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో తృతీయ స్థానం సాధించి పాఠశాలకు, పాల్వంచ పట్టణానికి గర్వకారణంగా నిలిచాడు. రాష్ట్రస్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులతో పోటీపడి మూడో స్థానాన్ని దక్కించుకోవడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే క్రీడలపై ఆసక్తి కనబరుస్తూ రాష్ట్రస్థాయిలో ప్రతిభను నిరూపించుకోవడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రెంటాల నాగభూషణం హేమచంద్రను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించేలా ప్రోత్సహించడం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, తల్లిదండ్రులు పాల్గొని విజేత హేమచంద్రను అభినందించారు.

# కోర్టేవ కంపెనీ మావిలన్ రైతు అవగాహన సదస్సు

ముఖ్య అతిథి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి

పండించే రైతులకు నాణ్యమైన పంట దిగుబడి వస్తుంది

మందు వాడిన రైతులకు ప్రైజ్ మనీ కలదు.

మందు వాడిన రైతులకు కంపెనీ బృందం శాలువాలతో ఘనంగా సన్మానించారు





**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పొత్కపల్లి లో కోర్టేవా కంపెనీ మా విలన్ రైతు అవగాహన సదస్సునిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి పాల్గొన్నారు ఈ సదస్సు లో కంపెనీ ప్రతినిధులు మా విలన్ అనే మందు వరిలో వచ్చు కాండం తొలుచు పురుగు రెండు వారాలు , సుడి దోమకు అరవై రోజులవరకు దీర్ఘకాలిక రక్షణ ఉంటుందని తెలిపారు , కార్టవ్ కంపెనీ ఇతర మందులైన డెలాడాక్సిన్ పెక్సలాన్ , సెన్సా అనే మందుల గురించి క్లుప్తంగా వివరించారు ఈ కార్యక్రమానికి కోర్టేవ కంపెనీ ప్రతినిధులు సౌత్ ఆసియా కమర్షియల్ లీడ్ అరుణ రాచకొండ , సౌత్ ఆసియా డైరెక్టర్ కమర్షియల్ ఎఫెక్టివ్నెస్ రాల్ఫ్ డ్రాగో , ఏబీఎం జనరల్ మేనేజర్ అచోలు శ్రీనివాసరెడ్డి , ఏడీజీఎం వెంకటేష్ కులకర్ణి , జెడ్ బి ఎం సందీప్ రెడ్డి , జెడ్ డి జి ఎల్ రవీందర్ రెడ్డి ,టి బి ఎం వెంకటేశ్వర్ రెడ్డి , ఎం డి ఓ సూరజ్ .హాజరైన150 మంది రైతులకు బహుమతులు అందజేశారు .

# ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శిగా గుగులోత్ కుశ నాయక్



**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, అక్టోబర్ 13(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** నంగారభేరి లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా పాల్వంచకు చెందిన గుగులోత్ కుశ నాయక్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో అక్టోబర్ 12న నిర్వహించిన సమితి జాతీయ, రాష్ట్ర స్థాయి సమావేశంలో ఈ నియామకం చేపట్టారు. జాతీయ అధ్యక్షుడిగా డా. ధారావత్ గణేష్ నాయక్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా రాజ్‌కుమార్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం కుశ నాయక్‌కు జాతీయ అధ్యక్షుడు డా. ధారావత్ గణేష్ నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్ నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు. లంబాడీల హక్కుల పరిరక్షణకు, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కుశ నాయక్ తెలిపారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో సుశీలబాయిని జాతీయ మహిళా విభాగం అధ్యక్షురాలిగా, పునీబాయిని తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులు, లంబాడి సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ముప్పు పొంచి ఉంది

# వరికి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి!

రైతులు అప్రమత్తంగా ఉండాలి.. వ్యవసాయ అధికారుల సూచనల మేరకే సాగు చేపట్టాలి

పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు



**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, అక్టోబర్ 13(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** ఎల్ నినో ప్రభావం తీవ్రతరం అయ్యే అవకాశాల నేపథ్యంలో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వరి పంటకు ప్రత్యామ్నాయంగా తక్కువ కాలంలో చేతికొచ్చే పంటల సాగుపై దృష్టి సారించాలని పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు సూచించారు. వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యత, విద్యుత్ సరఫరాను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ అధికారుల సలహాల మేరకు పంటల ఎంపిక చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఎల్ నినో ప్రభావం, వ్యవసాయ రంగంపై దాని ప్రభావాలు, రైతులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా సోమవారం సచివాలయం నుంచి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో పాటు వ్యవసాయ అనుబంధ శాఖల ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతువేదికల్లో ఈ కార్యక్రమాన్ని రైతులు వీక్షించారు. పాల్వంచ మండల పరిధిలోని జగన్నాథపురం రైతువేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమన్నారు. పంటల సాగులో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, రెండు నెలలలోపు లేదా తక్కువ వ్యవధిలో పంట దిగుబడినిచ్చే ప్రత్యామ్నాయ పంటలపై వ్యవసాయ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

**ముందస్తు ప్రణాళికతోనే రైతులకు మేలు**

ఎల్ నినో ప్రభావం కారణంగా భవిష్యత్తులో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా మారే అవకాశాలపై ప్రభుత్వం, అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారని కొత్వాల పేర్కొన్నారు. డిసెంబర్ నుంచి ప్రభావం ఎక్కువగా ఉండవచ్చన్న అంచనాల నేపథ్యంలో రైతులు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నీటి లభ్యత, సాగు ఖర్చులు, పంట కాలపరిమితిని పరిగణనలోకి తీసుకొని వ్యవసాయ శాఖ సూచనల ప్రకారం సాగు చేపట్టడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని వివరించారు. విద్యుత్ వినియోగం, నీటి నిర్వహణ వంటి అంశాల్లోనూ రైతులు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడిపై దృష్టి సారించడం, అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని తెలిపారు.

**రైతులకు అండగా ప్రభుత్వం**

వాతావరణ పరిస్థితుల్లో మార్పుల వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు అవగాహన కల్పించడం, ప్రత్యామ్నాయ సాగు విధానాలపై మార్గదర్శకత్వం అందించడం ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రైతులు ఆందోళన చెందకుండా వ్యవసాయ శాఖ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, స్థానిక పరిస్థితులకు అనువైన పంటలను ఎంపిక చేసుకోవాలని కొత్వాల శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి పి. శంభోశంకర్, ఉద్యానవన శాఖ ఏఈఓ వి. కోటేశ్వరరావు, విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ పి. కోటేశ్వరరావు, వ్యవసాయ శాఖ ఏఈఓలు సత్యం, విశాల, పవన్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి- సీపీ అంబర్ కిషోర్ ఝా

నేర నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి





**పోరు తెలంగాణ,పెద్దపల్లి, అక్టోబర్ 13 :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్ కార్యాలయంలో సెప్టెంబర్ నెల నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్, డివిజన్,జోన్ వారీగా పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించారు. నిందితుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ,చార్జ్‌షీట్ దాఖలు తదితర అంశాల్లో కేసుల ప్రస్తుత స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి పోలీస్ అధికారి స్టేషన్‌లో అందుబాటులో ఉంటూ నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలని, చట్టప్రకారం నిష్పక్షపాతంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. సమర్థవంతంగా పనిచేసే అధికారులకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని తెలిపారు. ప్రతి ఎస్‌హెచ్‌ఓ తన సిబ్బంది పనితీరు, ప్రవర్తన,కదలికలపై నిరంతరం పర్యవేక్షణ కలిగి ఉండాలని ఆదేశించారు.నేర సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నచిన్న విషయాలపై కూడా పోలీసులకు సమాచారం అందేలా సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన చోట కేసులు నమోదు చేసి, సంఘటనా స్థలాన్ని సందర్శించి, వీడియో రికార్డింగ్, సాక్షుల విచారణ, సాక్ష్యాధారాల సేకరణ ద్వారా నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టాలని సూచించారు. సరైన చట్టపరమైన కారణం లేకుండా ఎవరినీ పోలీస్ స్టేషన్‌కు పిలవరాదని స్పష్టం చేశారు.నైట్ పెట్రోలింగ్‌ను మరింత పటిష్టం చేసి,అధికారులు, బ్లూ కోల్ట్స్,పెట్రోల్ కార్ సిబ్బంది అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు అప్రమత్తంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్‌డీపీఎస్,నకిలీ విత్తనాల కేసుల్లో నిందితులపై చట్టప్రకారం పీడీ యాక్ట్ అమలుకు చర్యలు చేపట్టాలని, నేరాల ద్వారా సంపాదించిన ఆస్తుల స్వాధీనానికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి అక్రమ సరఫరా, రవాణా, వినియోగంతో పాటు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, గుడుంబా తయారీ, అక్రమ ఇసుక రవాణా, పేకాట తదితర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిఘా పెంచి, తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. చలికాలంలో పొగమంచు కారణంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని,వాహన తనిఖీలు ముమ్మరం చేయడంతో పాటు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. తీవ్రమైన నేరాలు, పోక్సో,ఎస్సీ,ఎస్టీ, మహిళలకు సంబంధించిన కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేసి, పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు.ప్రాపర్టీ నేరాలు,చైన్ స్నాచింగ్, దొంగతనాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, నిందితులను త్వరగా పట్టుకునేందుకు సీసీఎస్, స్థానిక పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మహిళలు,బాలల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,లైంగిక నేరాలకు సంబంధించిన కేసుల దర్యాప్తును నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయాలని ఆదేశించారు. డీజీపీ, సీసీసీ పిటిషన్లతో పాటు ఇతర పిటిషన్లను కూడా త్వరితగతిన విచారించాలని సూచించారు. ఫిర్యాదు వాస్తవమని తేలితే కేసు నమోదు చేయాలని,తప్పుడు ఫిర్యాదుల విషయంలో ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాలపై ప్రత్యేక ఆదేశాలు దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జన శోభాయాత్ర ముగిసే వరకు ఉత్సవ నిర్వాహకులు, కమిటీ సభ్యులతో సమన్వయం చేసుకుంటూ శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని సూచించారు. మండపాల్లో డీజే ఏర్పాటుకు అనుమతి లేదని స్పష్టం చేశారు.ప్రతి మండప నిర్వాహకుడి వివరాలను పూర్తిగా సేకరించాలని,ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, కీలక ప్రదేశాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాశ్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,ట్రాఫిక్ ఏసీపీ సి. హెచ్. శ్రీనివాస్,సీసీఎస్ ఏసీపీలు రవీందర్, ప్రవీణ్‌కుమార్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్‌రావు,సైబర్ క్రైమ్ ఏసీపీ రంగారెడ్డి,ఏఆర్ ఏసీపీ ప్రతాప్‌తో పాటు ఇతర సీఐలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు,ఎస్ఐలు పాల్గొన్నారు.

# జనాభా లెక్కలతో పాటు బీసీ కులాల లెక్కలు తీయాలి

(బిసి హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించిన బిసి హక్కుల సాధన సమితి)



**పోరు తెలంగాణ నెక్కొండ అక్టోబర్ 13 :** అక్టోబర్ 16న వరంగల్ పట్టణం శివనగర్ లోని రాజశ్రీ గార్డెన్ లో జరగనున్న బిసి హక్కుల సాధన సమితి జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయాలని నెక్కొండ మండల కేంద్రంలో కరపత్రాలను బిసి హక్కుల సాధన సమితి, ఏఐటీయూసీ , వ్యవసాయ కార్మిక సంఘం ఆటోడ్రైవర్ యూనియన్ జిల్లా నాయకులు బీసీ సంఘం మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి చింతకింది కుమారస్వామి పనాస ప్రసాద్ కందిక చెన్నకేశవులు, అక్కపెల్లి రమేష్, సివిల్ సప్లై హమాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ లు నెక్కొండ మండల కేంద్రములో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు పనాస ప్రసాద్ కందిక చెన్నకేశవులు మాట్లాడుతూ నేడు దేశవ్యాప్తంగా జరుగుతున్న జనాభాలక్కలతో పాటు బిసి కులాల వారిగా జనాభా లెక్కలు తీయాలని, ఒక్కో కులానికి ఒక్కో యూనిక్ నెంబర్ ఇవ్వాలనీ బిసిల జనాభా లెక్కల ప్రకారం విద్య ఉద్యోగ, రంగాల్లో స్థానిక సంస్థలలో అసెంబ్లీలో పార్లమెంటులో బడ్జెట్లో బిసిల వాటా బిసిలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ హక్కులు సాధించకపోతే రాబోయే రోజుల్లో బిసిల అస్థిత్వం దెబ్బతింటుందన్నారు. హక్కుల సాధన కోసం భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకొనే లక్ష్యంతో రాజకీయ పార్టీలకు అతీతంగా 12 మండలాల నుంచి వందల సంఖ్యలో ప్రతినిధులు హాజరు కాబోతున్నారన్నారు. ఈ మహాసభలను బీసీల ఆత్మగౌరాన్ని నిలబెట్టే గౌరవపదంగా ఉండబోతుందని దీనికి బిసిలంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్నా శంకర్ గౌడ్ వడ్లకొండ శ్రీను గౌడ్ కక్కెర్ల రమేష్ గౌడ్ పొగాకు రమేష్ గౌడ్ షాబీర్ భాష అశోక్ హాఫీజ్ భాష రఫీ తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండలో అక్రమ అంబర్, గుట్కా విక్రయాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్



**పోరు తెలంగాణ నెక్కొండ అక్టోబర్ 13 :** నెక్కొండ మండల కేంద్రంలో ఫ్లై ఓవర్ ఎదురుగా గల షాపులో గత కొంతకాలంగా బస్తాల కొద్దీ నిషేధిత అంబర్, గుట్కా పదార్థాలను నిల్వ ఉంచి బహిరంగంగా విక్రయిస్తున్నారని మండల ప్రజల తరఫున తెలియజేస్తున్నాము. అధికారుల తనిఖీలు పూర్తిగా లోపించడం వల్ల ఈ అక్రమ దందా రోజురోజుకూ పెరిగిపోతోంది. ప్రశ్నించిన వారిని "హైకోర్టు ఆర్డర్ ఉంది, మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు, అధికారులంతా మా చేతిలో ఉన్నారు" అంటూ షాపు యజమాని బెదిరిస్తున్నట్లు స్థానికులు వాపోతున్నారు. ఈ ఒక్క షాపు నుండే మండల వ్యాప్తంగా ఉన్న చిన్న దుకాణాలకు సరఫరా జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీని వలన యువత, విద్యార్థులు గుట్కాకు బానిసలవుతూ ఆరోగ్యం, భవిష్యత్తు నాశనం అవుతోంది. కావున తక్షణమే స్పందించి:సంబంధిత షాపుపై టాస్క్ ఫోర్స్, ఎక్సైజ్ మరియు పోలీస్ శాఖలతో ఆకస్మిక దాడులు నిర్వహించాలినిషేధిత పదార్థాలను సీజ్ చేసి, నిర్వాహకులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి. మండల వ్యాప్తంగా తనిఖీలు ముమ్మరం చేయాలి.ప్రజారోగ్యాన్ని కాపాడాలని కోరుతున్నాము. నెక్కొండ మండల ప్రజలు / సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు

# పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు సిద్ధం చేయాలి







కలెక్టర్ కె.హరిత ఆదేశం....

**పోరు తెలంగాణ అక్టోబర్ 13: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పత్తి కొనుగోలుకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరి, ఆసిఫాబాద్ ఆర్డీఓ లోకేశ్వర్ రావుతో కలిసి సమీక్ష నిర్వహించారు. మార్కెటింగ్, రవాణా, విద్యుత్, వ్యవసాయ, అగ్నిమాపక, తూనికలు కొలతల శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, సీసీఐ అధికారులు ఇందులో పాల్గొన్నారు. 2026--27 సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 3.77 లక్షల ఎకరాల్లో పత్తి సాగు కాగా, 26.44 లక్షల క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పత్తి మద్దతు ధరను క్వింటాలుకు రూ.8,667గా ప్రకటించిందని చెప్పారు. శాఖల వారీగా కలెక్టర్ ఇచ్చిన సూచనలు జిన్నింగ్ మిల్లుల యజమానులు మిల్లుల్లో రక్షణ చర్యలు చేపట్టి, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలి.అగ్నిమాపక శాఖ మిల్లులను సందర్శించి అగ్నిప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలి.తూనికలు కొలతల శాఖ తూకం యంత్రాలను తనిఖీ చేసి స్పష్టమైన నివేదిక సమర్పించాలి.వ్యవసాయ శాఖ రైతులు కిసాన్ కపాస్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని పత్తి విక్రయించే విధానంలో ఇబ్బందులు లేకుండా, పత్తి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. ఈ సమావేశంలో మార్కెటింగ్ ఏడీ అశ్వక్ అహ్మద్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, విద్యుత్ శాఖ ఎస్ఈ ఉత్తమ్ జాడే, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 21 నుంచి పోలీస్ అమరవీరుల సంస్మరణ

31 వరకు వివిధ

కార్యక్రమాలు ఎస్పీ నితికా పంత్....

**పోరు తెలంగాణ అక్టోబర్ 13 : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ నెల 21 నుంచి 31 వరకు జిల్లావ్యాప్తంగా సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు. 21న పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా జిల్లా పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లోని అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించి, విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన వారికి నివాళులర్పిస్తారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జరిగే జాతీయ ఐక్యత దినోత్సవమైన 31వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయి. ఓపెన్ హౌస్: పోలీసుల విధులు, త్యాగాలు, ఆధునిక సాంకేతికత వినియోగం, ప్రజల రక్షణలో వారి సేవలపై అవగాహన రక్తదాన శిబిరాలు ర్యాలీలు, కొవ్వొత్తుల ర్యాలీలు అమరవీరుల కుటుంబాలకు పరామర్శ పోలీస్ కళాబృందంతో బహిరంగ ప్రదేశాల్లో పాటల కార్యక్రమాలు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రధాన కూడళ్లలో అమరవీరుల బ్యానర్లు వ్యాసరచన పోటీలు (తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ): 500 పదాలకు మించకుండా రాయాలి. మొదటి ముగ్గురికి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత లభిస్తుంది. విద్యార్థులు (ఇంటర్ వరకు):సైబర్ నేరాల నివారణలో పోలీసుల--పౌరుల పాత్ర; డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు డ్రగ్స్‌కు ఎలా దూరంగా ఉండాలి డిగ్రీ, ఆపై విద్యార్థులు: సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర; తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్రకానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ వరకు: ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పోలీసుల నుంచి ఆశించే సేవలు; పోలీసుల జీవితాల్లో సోషల్ మీడియా పాత్ర, దానికి బానిస కాకుండా సద్వినియోగం చేసుకోవడం ఎలా ఎస్ఐ, ఆపై అధికారులు: పౌరుల మన్ననలు పొందడానికి పోలీసులు చేయాల్సిన కృషి; క్షేత్రస్థాయి పోలీసు వ్యవస్థను బలోపేతం చేయడం ఎలా షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ పోటీలు: విద్యార్థులు, యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు పాల్గొనవచ్చు. పోలీసుల సేవలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, అత్యవసర సమయాల్లో, ప్రకృతి వైపరీత్యాల్లో పోలీసుల స్పందన తదితర అంశాలపై రూపొందించవచ్చు. వీడియోలు మూడు నిమిషాలకు మించకూడదు. ఉత్తమంగా నిలిచినవి రాష్ట్రస్థాయికి ఎంపికవుతాయి. ఆసక్తి గలవారు అక్టోబర్ 24లోగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఐటీ కోర్ కోఆర్డినేటర్ (871-267-0527)కు అందజేయాలి.దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని ఎస్పీ కోరారు.




# 15న జానకాపూర్‌లో కిసాన్ మేళా

రైతులకు ఆధునిక సాగుపై అవగాహన....



**పోరు తెలంగాణ అక్టోబర్ 13: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు, ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 15న ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని జానకాపూర్ ప్రేమల గార్డెన్‌లో కిసాన్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, ఆత్మ చైర్మన్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. మేళాలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేయనున్నారు. వాటిద్వారా నూతన సాగు పద్ధతులు, అందుబాటులో ఉన్న సాంకేతికతలు, అమలవుతున్న సంక్షేమ పథకాలు, రైతులకు అందే సేవల గురించి వివరిస్తారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు తగిన సూచనలు ఇవ్వడంతో పాటు, ఉత్పాదకత పెంపు, కొత్త సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, పథకాల ప్రయోజనాలను పొందే విధానాలపై అవగాహన కల్పిస్తారు. వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య, మార్కెటింగ్, సహకార, పౌరసరఫరాలు, పంచాయతీరాజ్ శాఖల అధికారులు పాల్గొని తమ శాఖల పథకాలు, సేవలను రైతులకు తెలియజేస్తారు.

# కాగజ్‌నగర్‌లో కొత్త ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించాలి

ఈఎస్ఐసీ డీజీకి ఎమ్మెల్యే హరీష్ బాబు వినతి....



**పోరు తెలంగాణ అక్టోబర్ 13: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కాగజ్‌నగర్‌లో నూతన ఈఎస్ఐ ఆసుపత్రిని నిర్మించాలని సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు ఈఎస్ఐసీ డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ సింగ్‌ను కోరారు. ఢిల్లీలోని పంచదీప్ భవన్‌లో డీజీతో పాటు మెడికల్ కమిషనర్ డా. శ్రీనివాసన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాసిన లేఖను వారికి అందించారు. కాగజ్‌నగర్‌లోని ప్రస్తుత ఈఎస్ఐ ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరిందని, దాన్ని కూల్చివేసి 30 పడకల సామర్థ్యంతో కొత్త భవనం నిర్మించాలని కోరారు. అలాగే ఆసుపత్రిని కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఈఎస్ఐసీ ఆధ్వర్యంలోనే నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై డైరెక్టర్ జనరల్ సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# చేవెళ్ల డిక్లరేషన్ హామీలను అమలు చేయా

ఎస్సీ సంక్షేమ సంఘం నేత అశోక్ మహుల్కర్ డిమాండ్....



**పోరు తెలంగాణ అక్టోబర్ 13: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** వాంకిడి మండలం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముందు ఎస్సీ, ఎస్టీలకు చేవెళ్ల డిక్లరేషన్‌లో ఇచ్చిన 12 హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. అశోక్ మహుల్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం వాంకిడి మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ఆ హామీల ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రధాన హామీలను ఆయన గుర్తుచేశారు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు; ఎస్సీ రిజర్వేషన్ 18 శాతానికి పెంపు ఎస్సీ కార్పొరేషన్ నిధులను ఎస్సీలకే వినియోగించడం అంబేద్కర్ అభయహస్తం కింద అర్హులైన ఎస్సీలకు స్వయం ఉపాధి కోసం రూ.12 లక్షల చొప్పున సాయం ప్రతి గ్రామంలో అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం, అంబేద్కర్ భవనం ఏర్పాటు ఏజెన్సీ గ్రామాల్లో ఆదివాసీలతో సమానంగా ఎస్సీలకు హక్కులు పోడు భూములకు పట్టాలు విద్య, వైద్యం, న్యాయం ఉచితంగా అందించడం భూమి లేని నిరుపేద ఎస్సీలకు 3 ఎకరాల భూమి ఎవరి జనాభా ఎంతో, వారికి అంత వాటాఈ సమావేశంలో ఆర్పీఐ జిల్లా అధ్యక్షుడు దుర్గం శ్యామ్ రావు, సమతా సైనిక్ దళ్ జిల్లా ఇంచార్జి విజయ్, జిల్లా ఆర్గనైజర్ రోషన్ ఉప్రే, బౌద్ధ సమాజ అధ్యక్షుడు శ్యామ్ రావు, బౌద్ధ ఉపాసకులు ప్రకాష్, పాండు, నూతన్, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే 147 రోజులకు చేరిన ఎస్పీఎం కార్మికుల దీక్ష

గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలని ఏఐటీయూసీ డిమాండ్....



**పోరు తెలంగాణ అక్టోబర్ 13: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కాగజ్‌నగర్ మండలం సిర్పూర్ పేపర్ మిల్లు (ఎస్పీఎం) కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 147వ రోజుకు చేరాయి. దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఇంత సుదీర్ఘ కాలంగా దీక్షలు జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ, సింగరేణి, దేవాపూర్ వంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహిస్తున్న ప్రభుత్వం, ఎస్పీఎంలో ఎందుకు జరపడం లేదని ప్రశ్నించారు. ఈ ప్రాంత ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం కూడా ఇందుకు కారణమని విమర్శించారు. కార్మిక శాఖ మంత్రి, లేబర్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కార్మికుల ప్రధాన డిమాండ్లు గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణ అక్రమంగా ఏర్పాటు చేసిన 10 మంది సభ్యుల కమిటీ రద్దు కార్మికులందరినీ పూర్తిస్థాయిలో విధుల్లోకి తీసుకోవడం సొసైటీ నిధులు, ఎన్‌సీఎల్‌టీ కోర్టు నిధులపై ప్రత్యేక విచారణ వార్షిక బోనస్‌పై లేబర్ అధికారి విచారణ స్థానికులకు ఉద్యోగాలు, క్యాంటీన్ ధరల తగ్గింపు అగ్రిమెంట్ కాపీ విడుదల, కాంట్రాక్ట్ కార్మికుల జీవో అమలుప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉన్నత స్థాయి చర్చలతో సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడితో పాటు రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని ఉపేందర్ హెచ్చరించారు.ఈ దీక్షలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంషద్, జిల్లా కార్యదర్శి షకీర్, జేఏసీ కన్వీనర్ గోగర్ల రాజేశ్, కమిటీ సభ్యులు కుశన్న, రాజన్న, ఉమశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్షెట్టిపేట వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

అమ్మవారికి 10 8 నైవేద్యాలు సమర్పణ.



**పోరు తెలంగాణ, లక్షెట్టిపేట, అక్టోబర్ 13 :** లక్షెట్టిపేట పట్టణం బిగ్ బజార్ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని, అమ్మవారి మండపాన్ని పూలతో అలంకరించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి 108 రకాల నైవేద్యాలను సమర్పించారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని వివిధ రూపాలలో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు. అమ్మవారి అనుగ్రహం అందరి పై ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు

# సీఎం రేవంత్‌తో శ్యామ్ నాయక్ భేటీ

ఆసిఫాబాద్ అభివృద్ధిపై నేతలతో చర్చ....



**పోరు తెలంగాణ అక్టోబర్ 13: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్, ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులతో సమావేశమయ్యారు. మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీలు వంశీకృష్ణ, బలరాం నాయక్, ఎమ్మెల్యేలు వీరేష్, వినోద్ తదితరులు ఇందులో పాల్గొన్నారు.నాయకులు ఆత్మీయంగా పలకరించుకుని, రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలు, నియోజకవర్గాల అభివృద్ధిపై చర్చించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని మరింత పెంచుకోవడంపైనా మాట్లాడారు. ఈ సందర్భంగా శ్యామ్ నాయక్ ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని ప్రజా సమస్యలు, అభివృద్ధికి సంబంధించిన అంశాలను రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అవసరమైన సహకారంపై చర్చించారు.

# బెల్లంపల్లి గడ్చిరోలి జాతీయ రహదారి మంజూరు చేయండి

గడ్కరీకి కిషన్ రెడ్డి, హరీష్ బాబు వినతి....



**పోరు తెలంగాణ అక్టోబర్ 13: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** బెల్లంపల్లి గడ్చిరోలి మధ్య నూతన జాతీయ రహదారిని మంజూరు చేయాలని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు కోరారు. ఢిల్లీలోని గడ్కరీ అధికారిక నివాసంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రెండు ప్రాంతాల మధ్య కొత్త జాతీయ రహదారి నిర్మాణం ఎంత అవసరమో గడ్కరీకి వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన గడ్కరీ, ఈ అంతర్రాష్ట్ర జాతీయ రహదారిని తప్పకుండా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# మంజుల మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

మంజుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

నిబద్ధత గల ప్రజా గొంతుక మూగబోయింది

కుటుంబానికి ప్రగాఢ సానుభూతి

కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్



**కొత్తగూడెం ఆర్సీ, అక్టోబర్ 13(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** విద్యార్థి, ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్న మంజుల అకాల మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మూడ్ గణేష్ అన్నారు. సిపిఐ (ఎమ్మెల్) న్యూ డెమోక్రసీ పట్టణ నాయకురాలు మంజుల అనారోగ్యంతో మృతిచెందగా, ప్రజలు, పార్టీ శ్రేణుల సందర్శనార్థం ఆమె భౌతికకాయాన్ని స్థానిక ఐఎఫ్టీయూ కార్యాలయంలో ఉంచారు. మంగళవారం ఐఎఫ్టీయూ కార్యాలయానికి చేరుకున్న మేయర్ మూడ్ గణేష్ ఆమె భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ.. పీడీఎస్యూలో సుదీర్ఘకాలం పనిచేసి విద్యార్థి సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన నిబద్ధత గల వ్యక్తి మంజుల అని కొనియాడారు. విద్యార్థి ఉద్యమాల నుంచి జర్నలిస్టుగా, ప్రజా ఉద్యమ నేతగా ప్రజల పక్షాన నిలిచి గళమెత్తారని గుర్తుచేసుకున్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. భర్త, జర్నలిస్టు జంపన్నకు, వారి కుమారుడికి, కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి ప్రజా శ్రేణులు అండగా నిలవాలని ఆయన కోరారు. నివాళు లర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వర్క అజిత్ తదితరులు వున్నారు.

# బతుకమ్మ వేడుకల్లో షీ టీమ్ నిఘా

ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు....




**పోరు తెలంగాణ అక్టోబర్ 13: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో బతుకమ్మ వేడుకల సందర్భంగా మహిళల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు షీ టీమ్ బృందం ప్రత్యేక చర్యలు చేపట్టింది.ఆసిఫాబాద్ పట్టణంలో బతుకమ్మ వేడుకలు జరిగే ప్రాంగణంతో పాటు బెస్తవాడ, బనారవాడ, మేకలవాడ కాలనీల్లో షీ టీమ్ సిబ్బంది మఫ్టీలో నిఘా ఉంచారు. మహిళలను వేధించడం, ఈవ్ టీజింగ్ వంటి ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటూ, రద్దీ ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.మహిళలు ఎలాంటి భయం లేకుండా, ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొనాలని పోలీసులు సూచించారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని

# ఎలక్ట్రిక్ కారుపై సోలార్ ప్యానెల్స్.. ఛార్జింగ్ ఖర్చు తగ్గుతుందా? ఏంటి ఈ కొత్త అప్‌డేట్..!

సౌరశక్తితో నడిచే ఎలక్ట్రిక్ కార్లపై పరిశోధన కొనసాగుతోంది. భవిష్యత్తులో కార్ల బ్యాటరీలను ప్రధానంగా సూర్యరశ్మిని ఉపయోగించి ఛార్జ్ చేస్తారనే ఆశలను కొత్త ప్రయోగాలు రేకెత్తించాయి. అమెరికాలోని క్లెమ్సన్ విశ్వవిద్యాలయంలోని అంతర్జాతీయ ఆటోమోటివ్ పరిశోధనా కేంద్రం విద్యార్థులు ఒక దీవీఔ సౌర.. భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ కార్లకు డిమాండ్ పెరుగుతోంది. ఈ వాహనాల అతిపెద్ద ప్రయోజనం వాటి తక్కువ నిర్వహణ ఖర్చులు. ఈ వాహనాలను ఇంట్లోనే విద్యుత్ ఉపయోగించి ఛార్జ్ చేయవచ్చు. అయితే ఇంట్లో ఛార్జింగ్ చేయడం వల్ల విద్యుత్ ఖర్చులు పెరుగుతాయి. చాలా మంది ఒక ప్రశ్నను లేవనెత్తుతున్నారు. ఈ ఎలక్ట్రిక్ కార్లకు సోలార్ ప్యానెళ్ల ద్వారా పవర్‌ను అందించలేమా? అని. పెరుగుతున్న విద్యుత్ బిల్లులు, పెట్రోల్, డీజిల్ ధరల దృష్ట్యా ఎలక్ట్రిక్ కారు (EV) పైకప్పుపై సోలార్ ప్యానెళ్లను అమర్చడం ఒక మంచి ఆప్షన్‌గా అనిపించవచ్చు. కారుపై సోలార్ ప్యానెళ్లను అమర్చడం వల్ల కారుకు పవర్‌ని అందించడానికి సూర్యరశ్మి లభిస్తుంది కదా.. అలాంటప్పుడు కారును సోలార్ ప్యానళ్ల ద్వారా పవర్‌ని అందించి నడపలేమా అనే డౌట్ వస్తుంది. దీని వల్ల ఛార్జింగ్ స్టేషన్లకు తరచుగా వెళ్లవలసిన అవసరం తగ్గుతుంది. అయితే, వాస్తవం ఏమిటంటే ప్రస్తుతం ఒక ఎలక్ట్రిక్ కారును కేవలం పైకప్పు సోలార్ ప్యానెళ్లతో నడపడం అంత సులభం కాదు. దీనికి ప్రధాన కారణం కారు పైకప్పు చిన్నగా ఉండటం, సోలార్ ప్యానెళ్ల ద్వారా తక్కువ శక్తి ఉత్పత్తి కావడం.

**కారు పైకప్పు ఎంత విద్యుత్తును ఉత్పత్తి చేయగలదు?**

ఎలక్ట్రిక్ కారు పైకప్పుపై సోలార్ ప్యానెళ్లను అమర్చడంలో అతిపెద్ద సవాలు అందుబాటులో ఉన్న పరిమిత స్థలమే. సాధారణంగా ఒక కారు పైకప్పు వైశాల్యం సుమారు 10 నుండి 25 చదరపు అడుగులు ఉంటుంది. ఈ స్థలంలో అమర్చిన సోలార్ ప్యానెళ్లు ఎక్కువ విద్యుత్తును ఉత్పత్తి చేయలేవు. మధ్యాహ్నం సూర్యరశ్మి అత్యంత తీవ్రంగా ఉన్నప్పుడు, ఒక చదరపు అడుగు సుమారు 92 వాట్ల సౌరశక్తిని పొందగలదు. కానీ సోలార్ ప్యానెళ్లు సూర్యుని పవర్ మొత్తాన్ని విద్యుత్తుగా మార్చలేవు. ప్రస్తుత సాంకేతికతతో వాటి సామర్థ్యం సాధారణంగా 20 నుండి 25 శాతం మాత్రమే ఉంటుంది. పర్యవసానంగా పైకప్పు ప్యానెల్ కొన్ని వందల వాట్ల శక్తిని మాత్రమే ఉత్పత్తి చేయగలదు. ఇది కారు బ్యాటరీని నెమ్మదిగా ఛార్జ్ చేసినప్పటికీ, రోజువారీ వినియోగానికి సరిపడా విద్యుత్తును ఉత్పత్తి చేయడం కష్టం.

**సౌరశక్తితో నడిచే విద్యుత్ కార్లను తయారు చేస్తున్నారా?**

సౌరశక్తితో నడిచే ఎలక్ట్రిక్ కార్లపై పరిశోధన కొనసాగుతోంది. భవిష్యత్తులో కార్ల బ్యాటరీలను ప్రధానంగా సూర్యరశ్మిని ఉపయోగించి ఛార్జ్ చేస్తారనే ఆశలను కొత్త ప్రయోగాలు రేకెత్తించాయి. అమెరికాలోని క్లెమ్సన్ విశ్వవిద్యాలయంలోని అంతర్జాతీయ ఆటోమోటివ్ పరిశోధనా కేంద్రం విద్యార్థులు ఒక దీవీఔ సౌర ఎలక్ట్రిక్ కారు నమూనాని అభివృద్ధి చేశారు. నమూనా అంటే ఒక కొత్త సాంకేతికత లేదా కారు సామర్థ్యాలను పరీక్షించడానికి రూపొందించిన తొలి నమూనా. ఈ కారు ఉపరితలంపై అమర్చిన సోలార్ ప్యానెళ్ల సహాయంతో సూర్యరశ్మి



నుండి విద్యుత్తును ఉత్పత్తి చేసేలా దీనిని రూపొందించారు. ఇది రోజుకు సుమారు 5.7 ఎంపీటీఆర్ విద్యుత్తును ఉత్పత్తి చేయగలదు. ఈ విద్యుత్తుతో కారు సుమారు 12 మైళ్లు, లేదా దాదాపు 19 కిలోమీటర్లు ప్రయాణించగలదు.

**కంపెనీలు కారు పైకప్పు కోసం సోలార్ గ్లాస్‌ను కూడా తయారు చేస్తున్నాయి:**

ఈ దిశగా పుయావో గ్రూప్ మరో ప్రయోగాన్ని నిర్వహించింది. ఈ సంస్థ, సాంప్రదాయ సోలార్ ప్యానెళ్లకు బదులుగా, గాజులోనే సోలార్ సెల్స్‌ను పొందుపరిచిన ఒక సోలార్ సన్‌రూఫ్‌ను అభివృద్ధి చేసింది. ఈ సాంకేతికత 720 వాట్ల పవర్ అవుట్‌పుట్‌ను అందిస్తుందని నివేదించింది. ఈ శక్తి ఒక కారును పూర్తిగా నడపడానికి సరిపోనప్పటికీ ఇది కారు లోపల ఉపయోగించే ఎలక్ట్రానిక్ పరికరాలకు శక్తిని అందించగలదు. దీనివల్ల ప్రధాన బ్యాటరీపై కొంత భారం తగ్గడంతో పాటు, ప్రయాణ దూరం కూడా కొద్దిగా పెరిగే ప్రయోజనం లభిస్తుంది.